TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 217 | గురువారం 30-07-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

## అమెరికాలో రష్యాపై ఆంక్షల బిల్లు..

### భారత్‌పై 100 శాతం టారిఫ్‌ల ఎఫెక్ట్..?



- అమెరికాలో రష్యాపై ఆంక్షల బిల్లు ముందుకు.
- సెనెట్‌లో 86-12 ఓట్లతో ఆమోదం.
- భారత్‌పై 100% టారిఫ్ అవకాశం.
- రష్యా చమురు దిగుమతులే ప్రధాన కారణం.
- చైనా వంటి దేశాలపైనా ప్రభావం.
- ట్రంప్‌కు టారిఫ్‌లు విధించే అధికారం.
- రష్యా ఇంధన ఆదాయమే అమెరికా లక్ష్యం.
- ప్రస్తుతం వాణిజ్య ఒప్పందాల్లో మార్పులేదు.

ఇంధన ఎగుమతులతో రష్యా ఆర్జిస్తోన్న ఆదాయాన్ని కట్టడిచేసేలా అమెరికా మరిన్ని ఆంక్షలకు సిద్ధమైంది . ఆ ఆంక్షల బిల్లును పరిశీలించేందుకు సెనెట్ సభ్యులు అంగీకరించారు. అది చట్టరూపం దాల్చితే రష్యా చమురును దిగుమతి చేసుకుంటున్న భారత్ వంటి దేశాలపై టారిఫ్‌ల ఎఫెక్ట్ పడనుంది.
ఈ ఆంక్షల బిల్లు ఆమోదానికి సెనెట్‌లో ప్రక్రియ ప్రారంభమైంది. దానిని పరిశీలించేందుకు 86-12 తేడాతో సభ్యులు అంగీకరించారు. సెనెట్‌తో పాటు ప్రతినిధుల సభలోనూ దీనికి ఆమోదం లభించాల్సి ఉంది. ఈ దశలు దాటిన తర్వాత అది చట్టరూపం దాల్చుతుంది. అదే జరిగితే.. భారత్, చైనా వంటి దేశాలు 100 శాతం టారిఫ్‌ను ఎదుర్కోవాల్సి ఉంటుంది. రష్యా చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తోన్న దేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై ఈ టారిఫ్‌లను విధించే వెసులుబాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు లభించనుంది. పేజి 2లో ▶




- నీత్ లీక్ దెబ్బకు విద్యా వ్యవస్థపై ప్రశ్నలు
- శిక్షలకే పరిమితమైన బిల్లు సంస్కరణలేమీ?
- ఎన్‌టీఏపై అనేక అనుమానాలు స్వతంత్రతపై సమీక్ష అవసరం
- విద్యా కేంద్రీకరణకు బ్రేక్ వేయాలి రాష్ట్రాల హక్కులు కాపాడాలి
- బలమైన ప్రజా ఉద్యమమే సమస్యకు శాశ్వత పరిష్కారం

పిల్లికి చెలగాటం...ఎలుకకు ప్రాణ సంకటం అన్నట్లుగా మన పరీక్షల విధానం మారింది. ఇటీవల నీట్ ప్రవేశ పరీక్షల లీక్‌తో మన పరీక్షల విధానం ఎంత డొల్లగా ఉందో తేలిపోయింది. డబ్బులకు కక్కుర్తి పడే లెక్చరర్లు ఉండడం దౌర్భాగ్యం. విద్యార్థులు ఏమైతేనేమి మనకు కాసులు రాలుతున్నాయని పేపర్లను లీక్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవలి నీట్ పేపర్ లీక్‌తో కాక్రోచ్ పార్టీ ఉద్యమించడం, అంతే స్పీడ్‌గా ఇప్పుడు పార్లమెంటులో పేపర్ లీక్ నిరోధక బిల్లుపై చర్చ సాగుతోంది. ఈ చర్చలో గమనించిన విషయమేమిటంటే విపక్షాలకు కూడా పకడ్బందీ విధానం ఎలా అమలు చేయాలన్న దానిపై అవగాహన లేదని తేలిపోయింది. చర్చలో పాల్గొన్న ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ, గగోయ్, అఖిలేశ్ యాదవ్‌లు విమర్శలు చేశారే తప్ప పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అనసరమైన సూచనలు చేయలేక పోయారు. కాక్రచ్ ఉద్యమాన్ని ముందుకేసుకుని ప్రభుత్వాన్ని తూర్పారాబట్టడం మాత్రమే చేస్తున్నారు. పరీక్షలను ఎలా పకడ్బందీగా ఎలా నిర్వహించాలో నిర్మాణాత్మక సూచనలు చేయలేదు. ప్రభుత్వం కూడా ఎంతసేపు శిక్షలపైనే దృష్టి పెట్టింది తప్ప, పరీక్షలను పక్కాగా నిర్వహించడం ఎలా అన్నదానిపై దృష్టి సారించడం లేదు. నిజంగానే ఆదరాబాదరాగా తెచ్చిన ఈ బిల్లులో కఠిన శిక్షలతో పాటు, పరీక్షలను సంస్కరించే విధంగా నిబంధనలు పొందుపర్చాలి. నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది. అయితే మంత్రి రాజీనామాతోనే భ్రష్టుపట్టిన మన దేశ విద్యా వ్యవస్థ మారిపోదు. పరీక్ష పేపర్ లీకేజీలు, అవకతవకలు, అవినీతి వంటి సమస్యలు తొలగిపోవాటంటే పరీక్షల విధానంలో మార్పులు రావాలి. ఎందుకంటే పేపర్ లీకేజీలకు మూలం డబ్బుల మాయగా ఉంది. ఈజీగా డబ్బు సంపాదించే క్రమంలో ఇలాంటి దురాగతాలకు పాల్పడుతున్నారు.

పేజి 2లో ▶

## సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనండి

### కాంగ్రెస్ బిఎల్ఎలకు భట్టి ఆదేశం



- బీఎల్ఏలు ప్రత్యేక సమగ్ర సవరణ వేగవంతం చేయాలి: భట్టి.
- 36 వేల మంది బీఎల్ఏలను కాంగ్రెస్ నియమించింది.
- ఓటరు హక్కు పరిరక్షణే ప్రధాన లక్ష్యం.
- సవరణ ప్రక్రియ 50--60% పూర్తయింది.
- 2-3 రోజుల్లో 100% పూర్తి చేస్తామని వెల్లడి.
- ప్రభుత్వ--పార్టీ సమన్వయంపై సమీక్ష.
- స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ.
- ఢిల్లీలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం

ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియను కాంగ్రెస్ బీఎల్ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్‌పై జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు. పౌరులుగా హక్కు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని సూచించారు. బీఎల్ఏలు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సర్‌పై రివ్యూ చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎల్ఏలను నియమించినట్లు చెప్పారు. 50-60 శాతం ఈ పక్రియ పూర్తయిందని వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో 100 శాతం పూర్తవుతుందని వివరించారు. అర్హతగల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈసారి ÷ూఎఖీ పక్రియ దురుద్దేశంతో జరుగుతుందని చెప్పారు. ఓట్లను కాపాడే ఉద్దేశంతో ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. సంస్థాగత బలోపేతం, పార్టీ ప్రభుత్వ సమన్వయంపై మాట్లాడామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా, ఢిల్లీ ఇందిరా భవన్‌లో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీతక్క , సీడబ్ల్యూసీ సభ్యులు మంత్రి దామోదర్ రాజానర్సింహ, వంశీచంద్ పాల్గొన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. తెలంగాణలో ఎస్ఐఆర్ పక్రియ, పార్టీ - ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా చర్చించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీ పనితీరు,

### దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండుగ

48 మంది ఉద్యోగులకు ఈవోలుగా పదోన్నతి



2లో

- ప్రభుత్వ పనితీరుకు దేవాదాయ శాఖ పనితీరే నిదర్శనం
- ఉద్యోగుల హక్కులను కాపాడటంలో ముందుంటాం
- దేవాదాయశాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి




### ఉత్తరాంధ్ర ప్రగతికి భోగాపురం గేట్‌వే

- అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం మార్క్
- ఉత్తరాంధ్ర ఐటీ, టూరిజం హబ్
- భోగాపురం విమానాశ్రయం బహుళ ప్రయోజనకారి
- విశాఖ అభివృద్ధితోనే రాష్ట్ర పురోగతి
- విపక్షాల విమర్శలు అవాస్తవం

2లో

### బంగాళాఖాతంలో మునిగిపోయిన వారు చేసే వ్యాఖ్యలు

- ఎల్‌నినోతో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లిస్తున్నాం
- హైడ్రాపై కెటిఆర్ వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల కౌంటర్



2లో

### కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటు: మంత్రి ఉత్తమ్



దిల్లీ: కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారు.. వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని మండిపడ్డారు. పేజి 2లో ▶

## సెప్టెంబర్, అక్టోబర్‌లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు: మంత్రి నారా లోకేశ్



- సెప్టెంబర్, అక్టోబర్‌లో ఉద్యోగాల నోటిఫికేషన్లు.
- జాబ్ క్యాలెండర్-2026పై లోకేశ్ సమీక్ష.
- మొత్తం 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ.
- సెప్టెంబర్ 15న 3,168 పోస్టుల నోటిఫికేషన్.
- అక్టోబర్ 15న 5,369 పోస్టుల నోటిఫికేషన్.
- గ్రూప్-1 పోస్టులు పెంచాలని ఆదేశం.
- నిరుద్యోగులకు ఇబ్బంది లేకుండా భర్తీ ప్రక్రియ.
- సాంకేతిక కారణాలతో తేదీల మార్పు.


అమరావతి: రాష్ట్రంలో నిరుద్యోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ విడుదల పకడ్బందీగా ఉండాలని ఏపీ మంత్రి నారా లోకేశ్ (ఛ్రీఖీఋ వాశీఎవంష్ట్ర) అన్నారు. ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో జాబ్ క్యాలెండర్-2026పై మంత్రుల బృందం, అధికారులతో నారా లోకేశ్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.ఏపీలో జాబ్ క్యాలెండర్-2026 ప్రకారం నాలుగు దశల్లో మొత్తం 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు తెలిపారు. రెండో దశ కింద వివిధ శాఖల్లోని 3,168 పోస్టుల భర్తీకి సెప్టెంబర్ 15న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రపతి ఉత్తర్వుల అమలు, సాంకేతిక కారణాల వల్లే ఆగస్ట్ నుంచి సెప్టెంబర్ 15కు రెండో దశ నోటిఫికేషన్ తేదీ మారిందని వివరించారు. మూడు, నాలుగు దశల్లోని 5,369 ఉద్యోగాల భర్తీకి అక్టోబర్ 15న నోటిఫికేషన్ విడుదల చేయాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. గ్రూప్-1లో గతంలో సూచించిన పోస్టుల కంటే మరికొన్ని ఉద్యోగాలను పెంచాలని అధికారులను లోకేశ్ ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, పి.నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్, సీఎస్ జి.సాయి ప్రసాద్ పాల్గొన్నారు

### తెలంగాణలో భారీగా పోలీసు ఉద్యోగాల భర్తీ..

7,437 పోస్టులకు నోటిఫికేషన్లు




2లో



### బెంబేలెత్తిస్తోన్న పెద్దపులి..

### మరో దూడపై దాడి

గోపాలపురం: తూర్పుగోదావరి జిల్లాలో పెద్దపులి బెంబేలెత్తిస్తోంది. తాజాగా గోపాలపురం మండలం గుడ్డిగూడెంలో మరో దూడపై దాడిచేసింది. మంగళవారం రాత్రి కరిచర్లగూడెం కొబ్బరి తోట నుంచి తప్పించుకుంది. ప్రస్తుతం కొవ్వూరుపాడు, బుచ్చియ్యపాలెం కరగపాడు అటవీ ప్రాంతంలో తిష్ట వేసింది. పెద్దపులిని పట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

TGTEL/25/A0827
ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక
30-07-2026

# సంపాదకీయం

## బిజేపీలో ఎంత కలవరాన్ని సృష్టించిందో!

'నేటి యువతరం తప్పుదారి పట్టలేదు. దిశానిర్దేశం లేకుండా వారు వ్యవహరించడంలేదు. వారితో చర్చించాలి కానీ వారిని నియంత్రించకూడదు. నిబంధనల్ని కాదు, కారణాల్ని వారు అడుగుతారు. వివరణలు కోరతారు. జిజ్ఞాస వారి లక్షణం. తిరుగుబాటు వారి స్వభావం'.. ఈ మాటలన్నది ఏ కమ్యూనిస్టు నాయకుడో కాదు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అధినేత మోహన్ భాగవత్. జూలై 24న అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరిగిన విశ్వ మాంగల్య సభలో ఆయన ఆ మాటలు అంటున్న సమయంలో.. అక్కడికి ఒక కిలోమీటర్ దూరంలో, జంతర్ మంతర్ వద్ద దెబ్బతిన్న యువ సమూహం ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తోంది. సరిగ్గా 24 గంటల అనంతరం కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. 'ఆలస్యమైనా చివరకు మంచి పనిచేశారు..' అని 92 ఏళ్ల మురళీమనోహర్ జోషీ వ్యాఖ్యానించారు. భాగవత్ ప్రకటన చేయడానికి ఒక రోజు ముందే, విద్యార్థులపై లాఠీచార్జి దారుణమని ఆ కురు వృద్ధుడు వ్యాఖ్యానించారు. పరీక్షా వ్యవస్థపై విద్యార్థుల ఆందోళన న్యాయసమ్మతమేనని కూడా జోషీ సమర్థించారు

ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే యువత నుంచి వచ్చిన ఒత్తిడి మాత్రమే కాదు, బీజేపీ, సంఘ్‌లో అంతర్గత శక్తుల నుంచి వచ్చిన ఒత్తిడి కూడా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కారణమైనట్లు తెలుస్తోంది. జంతర్ మంతర్ వద్ద జరిగిన కాక్రోచ్ జనతా పార్టీ నిరసన ప్రదర్శన తీవ్రత ఆలస్యంగానైనా బీజేపీలో ఎంత అంతర్గత కలవరాన్ని సృష్టించిందో కూడా అర్థమవుతోంది. తన ఆమరణ నిరాహార దీక్ష ద్వారా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనకు బలం చేకూర్చిన లద్దాఖ్ విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఒకప్పుడు మోదీ సమర్థకుడు. ఆర్టికల్ 370 రద్దు చేసి, లద్దాఖ్‌ను జమ్మూ--కశ్మీర్ నుంచి వేరు చేసినప్పుడు ఆయన హర్షాతిరేకంతో ఉప్పొంగిపోయారు. లద్దాఖ్‌ను ఆరవ షెడ్యూల్‌లో చేరుస్తామని బీజేపీ హామీ ఇచ్చినప్పుడు ఆయన బీజేపీకి అనుకూలంగా ఎన్నికల్లో ప్రచారం చేశారు. రాహుల్‌గాంధీ భారత జోడో యాత్రలో పాల్గొనేందుకు వచ్చిన ఆహ్వానాన్ని కూడా వాంగ్‌చుక్ తిరస్కరించారు. అలాంటి వ్యక్తిని బీజేపీ వ్యతిరేకంగా మార్చుకుంది. ఆయనే కాదు, జంతర్ మంతర్‌కు వచ్చిన యువతీ యువకుల్లో ఒకప్పుడు మోదీని, బీజేపీని అభిమానించి తర్వాత వ్యతిరేకంగా మారిన వారెందరో ఉన్నారు. 'నేను కూడా నా తల్లిదండ్రులతో కలిసి మోదీకి ఓటు వేశాను. ఢిల్లీలో జంతర్ మంతర్ ప్రదర్శనకు వస్తుంటే వారు ఏ మాత్రం అభ్యంతరం చెప్పలేదు' అని ఒక యువతి చెప్పింది. అనేకమంది కేంద్ర మంత్రులు, ఎంపీల ఇళ్లలో కూడా వారి పిల్లలు సీజేపీ ప్రదర్శనకు సంఘీభావం ప్రకటించారని బీజేపీ నేతలే అంటున్నారు. జంతర్ మంతర్ ప్రదర్శనలో పంజాబ్, ముంబై, హరియాణా, తెలంగాణతో పాటు అనేక రాష్ట్రాల నుంచి ఇంజనీర్లు, ఫ్యాషన్ డిజైనర్లు, ఎంబీఏ, లా విద్యార్థులు, రైతు కుటుంబాల పిల్లలు అనేకమంది కనపడ్డారు. లూజ్ జీన్స్, టీషర్టులు, రకరకాల వస్త్రధారణ, నెత్తికి చుట్టుకున్న బ్యాండ్లతో ఉన్న వీరిని ఏ రాజకీయ పార్టీతోనూ అంటగట్టలేము.

ఈ విద్యార్థులే ఇవాళ పార్లమెంటు అజెండాను నిర్ణయిస్తున్నారంటే ఆశ్చర్యం కలుగుతోంది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమయిన తర్వాత ఏడు రోజులకు మొదటిసారి మంగళవారం మధ్యాహ్నం నుంచి లోక్‌సభ సజావుగా సాగింది. అందుకు కారకులు విద్యార్థులే. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడానికే కాదు, పరీక్షల్లో అక్రమాలను నిరోధించేందుకు ప్రభుత్వం ఆగమేఘాలపై బిల్లు తేవడానికి, ప్రధానమంత్రి రాత్రి పొద్దుపోయిన తర్వాత ఈ బిల్లు గురించి ప్రకటించడానికి, ప్రతిపక్షాలు కూడా చివరకు చర్చకు సిద్ధపడడానికి వారే కారకులు. స్మృతి ఇరానీ నుంచి ధర్మేంద్ర ప్రధాన్ వరకు మోదీ హయాంలో నలుగురు విద్యామంత్రులు మారారు. ప్రతి విద్యామంత్రి హయాంలో ఏదో ఒక వివాదం ఉంటూనే వచ్చింది. కానీ విద్యార్థుల ఒత్తిడి మేరకు రాజీనామా చేయక తప్పని పరిస్థితి ఒక్క ధర్మేంద్ర ప్రధాన్‌కే ఏర్పడింది. రాజీనామా చేసిన తర్వాత పార్లమెంటు ఆవరణలో ధర్మేంద్ర అడుగుపెడితే బీజేపీ ఎంపీలు ఆయనకు జిందాబాద్ అంటూ ఘనస్వాగతం పలికారు. కిరీటం తొడిగారు. దేనికి? ఎవరి ఆదేశాలతో ఎందుకు సన్మానం చేశారు? కింద పడ్డా తమదే పై చేయి అని చెప్పుకునేందుకే ఆ పని చేసినట్లు స్పష్టమవుతోంది. దానివల్ల నష్టం ఎవరికి? వారికే కాదూ!

నెల రోజులకు పైగా శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేస్తూ పరీక్షా పత్రాల లీక్‌కు విద్యామంత్రి నైతిక బాధ్యత వహించాలని కోరిన యువతీ యువకులతో దేశవ్యాప్తంగా ఎంతోమంది కనెక్టయ్యారు. పార్లమెంటుకు ఊరేగింపుగా వెళ్లి లాఠీచార్జిలకు తలలు పగిలి, పెల్లెట్ల ముక్కలు ఆ యువజనుల శరీరాల్లోకి చొచ్చుకుపోయినప్పుడు అనేకమంది తీవ్ర ఆవేదనకు గురయ్యారు. సీజేపీలో ఉన్నవారే సంఘ వ్యతిరేక శక్తులైతే, వారి ప్రతినిధులతో కేంద్రమంత్రులు మూడు దఫాలు ఎందుకు చర్చలు జరిపారు? విద్యావ్యవస్థలో సంస్కరణలపై వారితో కూడా చర్చిస్తామని ఎందుకు వాగ్దానం చేశారు?

నిజానికి ప్రతి ఉద్యమంలోనూ ఎంతో కొంత హింసాకాండ, విధ్వంసం జరుగుతూనే ఉన్నది. జయప్రకాశ్ నారాయణ్ నిర్వహించిన సంపూర్ణ క్రాంతి ఉద్యమంలో కూడా డైనమైట్లతో రైల్వే వంతెనలు పేల్చివేసేందుకు కుట్ర జరిగిందని ఆరోపణలు వచ్చాయి. రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమ సమయంలో కూడా హింసాకాండ చెలరేగింది. చాలాసార్లు పోలీసుల దమనకాండ జరిగిన తర్వాత దాన్ని సమర్థించుకునేందుకు ఈ సంఘ వ్యతిరేకుల కోణం ముందుకు వస్తుంది. అంతమాత్రాన మొత్తం ఉద్యమానికి విశ్వసనీయత లేకుండాపోదు. ప్రతి నిరసనను నేరంగా చిత్రించడం కొంతకాలం వరకు చెల్లుతుందేమో కానీ అన్ని సమయాల్లోనూ చెల్లదు. నిరసన తెలిపేవారి ఆగ్రహాన్ని గౌరవించడం అధికార వ్యవస్థలో ఉన్నవారు నేర్చుకోవాలి. లేకపోతే పాలనా వ్యవస్థలపై శాశ్వత వ్యతిరేకత ఏర్పడుతుంది. మోహన్ భాగవత్ ఆలస్యంగానైనా చేసిన వ్యాఖ్యల్లో ఈ వివేచన కనపడుతోంది.

అసలు కాంగ్రెస్ సరిగా వ్యవహరించి ఉంటే విద్యార్థులు రోడ్డుకెక్కాల్సిన అవసరం వచ్చేది కాదు. జూన్ 6న సీజేపీ ఏర్పడడంపై వచ్చిన ప్రతిస్పందన చూసిన తర్వాతగానీ కాంగ్రెస్ బలంగా గళం విప్పలేదు. మే మొదటి వారంలో పేపర్ లీక్ జరిగి, మే 12న పరీక్ష రద్దయిన తర్వాత కాంగ్రెస్ తీవ్రంగా ప్రతిస్పందించి ప్రభుత్వాన్ని జవాబుదారీ చేసేందుకు చేయాల్సినన్ని ప్రయత్నాలు చేయలేదు. జూన్ 17న రాజస్థాన్‌లోని కోటాలో 'ఛాత్రోంకి గుంజ్' పేరిట విద్యార్థుల ర్యాలీని నిర్వహించిన రాహుల్‌గాంధీ ఆ తర్వాత 23 రోజుల పాటు అదృశ్యమై జర్మనీలో కాలక్షేపం చేశారు. సీజేపీ వ్యవస్థాపకుడు ఢిల్లీలో ప్రవేశించి తమ ఆందోళన తీవ్రతరం చేసిన తర్వాత, పార్లమెంటు సమావేశాలు మరో మూడు రోజుల్లో జరుగుతాయనగా రాహుల్‌లో మళ్లీ చలనం వచ్చింది. రాజకీయాల్లో నిరంతరత్వం, నిత్య క్రియాశీలత్వం లేకపోతే పరిస్థితి మరొకరి చేతుల్లోకి వెళుతుందన్న విషయం రుజువైంది. మునుపటిలాగా నాటకీయంగా ధర్నాలు చేయడం, అరెస్టు కావడం వల్ల ప్రజల సానుభూతి లభించదని కాంగ్రెస్ గ్రహించాలి. 2014 నుంచీ పార్లమెంట్‌ను కాంగ్రెస్ స్తంభింపజేయడం, నిరసన ప్రదర్శనలు నిర్వహించడం వంటివి చేస్తూనే ఉన్నది. ఎన్నికల రాజకీయాల్లో కానీ, ప్రభుత్వ వైఖరిలో కానీ ఏ మార్పు వచ్చింది? కేవలం నెలరోజుల నిరసనతో కాక్రోచ్ పార్టీ ప్రభుత్వాన్ని దిగివచ్చేలా చేయగలిగింది. అటువంటి నైతిక స్థైర్యం కాంగ్రెస్, ప్రతిపక్షాలకు ఎందుకు లేకుండా పోయింది?

పార్లమెంటులో బిల్లులు ప్రవేశపెట్టినంత మాత్రాన విద్యావ్యవస్థలో మార్పులు వస్తాయని చెప్పడానికి వీలు లేదు. కొత్త ఐఐటీలు, మెడికల్ కాలేజీలు తెరిచినంత మాత్రాన ఉన్నత విద్యారంగంలో నాణ్యత మెరుగుపరచలేము. ఇవాల్టికీ ప్రపంచంలోని అత్యుత్తమ వంద యూనివర్సిటీల్లో ఏ ఒక్క భారతీయ విశ్వవిద్యాలయానికీ స్థానం లేదు. ప్రతి ఏటా కేంద్ర బడ్జెట్ పరిమాణం విపరీతంగా పెరుగుతున్నప్పటికీ, గత 12 సంవత్సరాల్లో కేంద్ర బడ్జెట్‌లో విద్యకు లభిస్తున్న వాటా గణనీయంగా తగ్గింది. 2013--14లో మొత్తం కేంద్ర బడ్జెట్‌లో విద్యకు 4.65 శాతం కేటాయించగా, 2025--26 నాటికి ఆ వాటా 2.5 శాతానికి పడిపోయింది. విద్యకే కాదు, పరిశోధనకు కూడా దేశంలో ప్రాధాన్యం తగ్గిపోతోంది. కాంగ్రెస్ హయాంలో విద్యా ప్రమాణాలపై, విద్యా సంస్థల్లో సౌకర్యాలపై, ఉన్నత విద్యకూ, ఉపాధికీ సంబంధం లేకపోవడంపై మురళీమనోహర్ జోషి, అరుణ్ జైట్లీ,

## ఉత్తరాంధ్ర ప్రగతికి భోగాపురం గేట్‌వే

మొదటిపేజీ తరువాయి

**విశాఖపట్నం, జూలై 29:**
కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. ఒకప్పుడు వలసలకు నిలయంగా ఉన్న ఉత్తరాంధ్ర, నేడు కార్పొరేట్ సంస్థల్లో యువతకు ఉద్యోగాలు ఇచ్చే కేంద్రంగా మారిందన్నారు. విశాఖను ఐటీ, టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు వేగవంతం చేశామని వివరించారు.

**విమానాశ్రయం ప్రాముఖ్యత**

ఆగష్టు 1న అత్యాధునిక గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు ప్రారంభం కానుందని తెలిపారు. ఈ విమానాశ్రయం ద్వారా ఎగుమతులు పెరిగి పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. 25 వేల మెట్రిక్ టన్నుల కార్గో సదుపాయం వ్యాపార రంగానికి ఎంతో తోడ్పడుతుందని వివరించారు. ఉత్తరాంధ్రలో ఏవియేషన్ యూనివర్సిటీ, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ రాబోతున్నాయని చెప్పారు.

**పెట్టుబడుల ప్రవాహం**

అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి నాయకత్వంలో పారిశ్రామిక విధానాలు ఆకర్షణీయంగా ఉండటంతో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. రూ. 2,388 కోట్ల పెట్టుబడితో సెమీకండక్టర్ ప్రాజెక్టు ద్వారా వేలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు.

**రాజకీయ విమర్శల తిప్పికొట్టుడు**

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై విపక్షాలు అనవసర రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను ప్రజలు గమనించాలని సూచించారు. వైకాపా నాయకులు చేస్తున్న విమర్శల్లో నిజం లేదని, బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.

## ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల తయారీకి తైవాన్ ఆసక్తి



మొదటిపేజీ తరువాయి

**నైపుణ్యాభివృద్ధి, భాషా శిక్షణ**

ప్రపంచ స్థాయి నైపుణ్య గ్రిడ్‌ను నిర్మించడంతో పాటు మాండరిన్ భాషలో శిక్షణ, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సర్టిఫికేషన్, ఇంటర్న్‌షిప్‌లు వంటి అంశాలపై చర్చలు జరిగాయి. విద్యార్థి-ఫ్యాకల్టీ మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధనలను ప్రోత్సహించాలని నిర్ణయించారు.

**కీలక మైలురాయిగా సమావేశం**

తైవాన్ పారిశ్రామిక దిగ్గజాలు, ఏపీ ప్రభుత్వం మధ్య జరిగిన ఈ ప్రతినిధుల సమావేశం రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో కీలక మైలురాయిగా నిలవనుంది. పరస్పర సహకారంతో పరిశ్రమల ఏర్పాటు, యువతకు ఉపాధి కల్పన వేగవంతం కానుంది.

## తెలంగాణలో భారీగా పోలీసు ఉద్యోగాల భర్తీ..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ పోలీసు శాఖలో భారీగా ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్లు విడుదల చేసింది. మొత్తం 7,437 ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు తెలంగాణ పోలీసు నియామక (స్రజూతీఎ) మండలి వెల్లడించింది. ఈ మేరకు నాలుగు నోటిఫికేషన్లను విడుదల చేసింది. సివిల్, ఏఆర్, స్పెషల్ పోలీసు, జైళ్లు, ఫైర్ విభాగాల్లో ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. కానిస్టేబుల్ (సివిల్) 3,697, కానిస్టేబుల్ (ఏఆర్) 1,052 పోస్టులు భర్తీ చేయనున్నారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఎస్సై 44, కానిస్టేబుల్ 1,380 పోస్టులున్నాయి. ఫైర్ విభాగంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ 39, ఫైర్ ఫైటర్ 751 పోస్టులు భర్తీ చేయనున్నారు. జైళ్ల శాఖలో 223 పోస్టులు భర్తీ చేయనున్నట్లు పోలీసు నియామక మండలి తెలిపింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామని.. దానికి సంబంధించిన తేదీలను త్వరలో వెల్లడిస్తామని పేర్కొంది. పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్ స్త్రజూతీఎను సందర్శించాలని సూచించింది.

## బంగాళాఖాతంలో మునిగిపోయిన వారు చేసే వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్,జూలై29 హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బంగాళాఖాతంలో మునిగిపోయిన వాళ్లే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తామంటే అర్థం లేదంటూ సెటైర్ విసిరారు. వర్షాకాలం వచ్చినా ఇప్పటికీ 30 శాతం లోటు వర్ష పాతం నమోదైందని తెలిపారు. 150 ఏళ్ల నుంచి చూడని ప్రకృతి వైపరీత్యం వచ్చిందన్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో కూడా తీవ్ర ఎల్‌నినో ప్రభావం ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రకృతి వైపరీత్యాన్ని గ్రామగ్రామాన ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామన్నారు. రైతులు మెట్ట పంటలు వేస్తున్నారని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ వైపు ఎక్కువగా రైతులు మొగ్గుచూపుతున్నారని, ఇది మంచి శుభపరిణామమని అన్నారు. గాంధీ భవన్‌ను దేవాలయంగా భావించి నమ్మకంతో ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి వస్తున్నారన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని తెలిపారు. ఏ పార్టీ నిర్వహించని ముఖాముఖిని కాంగ్రెస్ నిర్వహిస్తోందన్నారు. కలెక్టర్లతో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేస్తున్నామని చెప్పారు. సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ రిపోర్ట్ అడుగుతున్నామన్నారు. ముఖాముఖి నిర్వహిస్తున్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు.

## పరీక్షల బిల్లుతో సమస్య సమిసిపోయేనా?

మొదటిపేజీ తరువాయి

మెడికల్ కాలేజీల ప్రవేశానికి లక్షల మంది రాసే పరీక్షను నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చట్టబద్ధతను సమీక్షించాలి. వాస్తవానికి ఎన్టీఏ అనేది ఒక అకడమిక్ బాడీ కూడా కాదని ఎంతమందికి తెలుసు. ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పాటైన సంస్థ అంతకన్నా కాదు. కేవలం కేంద్ర ప్రభుత్వ నియామక సంస్థ మాత్రమే అని ఇక్కడ గుర్తించాలి. దానికంటూ స్వతంత్రత, స్వయంప్రతిపత్తి ఏమీ లేవు. అలాంటి సంస్థకు దేశంలోని నీట్‌తో సహా అనేక ప్రవేశ పరీక్షలను, పోటీ పరీక్షలను నిర్వహించే బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది. ఈ కారణంగా దేశ విద్యారంగాన్నంతా కేంద్ర ప్రభుత్వం అధీనంలోకి తెచ్చుకునే అధికారాల కేంద్రీకరణ విధానం. అందువల్లనే పరీక్షలలో అక్రమాలు, అవకతవకలు, అవినీతి వ్యవహారాలు సాగుతున్నాయి. నీట్ కోచింగ్ సెంటర్స్‌ను నిర్వహిస్తున్న వారే నీట్ పేపర్ సెట్టర్స్‌గా అవతారమెత్తారంటే ఎన్టీఏ కేంద్రంగా కోచింగ్ మాఫియా ఏ స్థాయిలో బలంగా వేళ్లూనుకుందో చెప్పవచ్చు. ఈ విధమైన వేల కోట్ల రూపాయల అవినీతి వ్యాపారం సాగుతుఓంది. అధికారుల అండదండలు లేకుండా ఇది జరు9గుతందని అనుకోవడానికి లేదు. అందువల్ల ఈ ఎన్‌టిఏ స్థానంలో ప్రస్తుతం బిల్లు ఏ ర కంగా ఉంటుందో తెలియదు. పార్లమెంటులో చర్చ సాగుతున్నా సీరియస్‌నెస్ కానరావడం లేదు. బిల్లులో కేంద్రాన్ని విమర్శించడం తప్ప నిర్మాణాత్మక సూచనలు చేయడంలో విపక్ష పార్టీలు విఫలం అయ్యాయి. కావున ఎన్టీఏ ఉనికిని, దాని చుట్టూ బలంగా అల్లుకొని ఉన్న అవినీతి చట్రాన్ని బ్రద్దలు కొట్టాలి. లేదంటే కంటితుడుపు చర్యగా పేపర్ లీకేజీలో దళారి పాత్ర పోషించిన కొద్దిమంది నేరస్తులను బలి ఇవ్వడం, ఎన్టీఏలోని కొద్దిమంది అధికారులను తొలగించడం వంటి కసరత్తుగా మిగిలి పోతుంది. ఇంత ఆగ్రహం, ఆందోళన చెలరేగిన నేపథ్యంలో అసమర్థ ఎన్టీఏను రద్దుచేసి, తిరిగి రాష్ట్రాల స్థాయిలోనే మెడికల్ అడ్మిషన్స్‌కు ప్రవేశ పరీక్ష నిర్వహించాలనే డిమాండ్ ను కూడా

పునఃపరిశీలించడం అవసరం. ఉమ్మడి జాబితాలోని విద్యపై రాష్ట్రాల హక్కులను హరిస్తున్న, రాజ్యాంగ ఫెడరల్ సూత్రాలను కాలరాస్తున్న విద్యా కేంద్రీకరణ విధానానికి అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుంది. పేపర్ లీకేజి సమస్య అనేది నేడు కొత్తగా తలెత్తినది కాదు. గతంలో కూడా మెడికల్, ఇంజినీరింగ్, వంటి కోర్సులకు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలలోనూ అక్రమాలు, అవకతవకలు, లీకేజీలు చోటుచేసుకున్నాయి. చదువులంటే మెడికల్, ఇంజినీరింగ్, కంప్యూటర్, బిజినెస్ మేనేజ్‌మెంట్, సరికొత్తగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లర్నింగ్ కోర్సులు అన్న భావన బలపడి పోయింది. జేఈఈ, నీట్ పరీక్షలలో మంచి ర్యాంకులు పొందడమే మహా యజ్ఞమైంది. మిగతావన్నీ కొరగానివిగా, అర్భకుల చదువులుగా భావించే అపోహ బలపడ్డాయి. ఇదే అదనుగా కోచింగ్ సెంటర్లు పుట్టుకు వచ్చాయి. కోటళ్లల్లో వ్యాపారాలు సాగుతున్నాయి. ప్రభుత్వాలు విద్యను ఒక వ్యాపార సరుకుగా మార్చేశాయి. ప్రైవేట్ రంగం విజృంభించడానికి ఇలాంటి నీట్ పరీక్షల విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి. దీనికితోడు సమాజంలో నిరుద్యోగం, ఉపాధి లేమి అంతకంతకూ పెరుగుతుండడంతో పిల్లల భవిష్యత్తు యెడల అంతులేని అభద్రతాభావం తల్లిదండ్రులను వెంటాడుతోంది. ఈ పరిస్థితులే కార్పొరేట్ విద్యకు, కోట్ల వ్యాపారానికి, కోచింగ్ సెంటర్ల మాఫియా ముఠాలకు కేంద్రాలుగా మారాయి. పిల్లల చదువులు, వారి భవిష్యత్తు పట్ల సమాజంలో ఎంతో ఆసక్తి, ఆందోళన నెలకొన్న నేపథ్యంలో ఒక బలమైన ప్రజా ఉద్యమం ద్వారానే మన దేశ విద్యా వ్యవస్థను మార్చడం సాధ్యమవుతుంది. కొత్తగా తీసుకుని వస్తున్న బిల్లు వల్ల మంచి ఫలితాలు వస్తాయని చెప్పడానికి లేదు. లీకులకు అలవాటు పడ్డవారు ఎలాంటి శిక్షలకైనా తెగిస్తారు. కోర్టుల్లో బెయిల్ పొందడం వంటి వెసలుబాట్లను ఉపయోగించుకుంటారు. అందువల్ల సమగ్ర విద్యావిధానంపై చర్చించి, విద్యారంగాన్ని బలోపేతం చేసే చర్యలకు నడుంబిగించాలి. కనీసం విపక్షాలయినా ఈ బిల్లు సందర్భంలో ప్రమాణాలపై చర్చివుంటే బాగుంటుంది.

## అమెరికాలో రష్యాపై ఆంక్షల బిల్లు..

మొదటిపేజీ తరువాయి

**ఇరాన్ దాడులు.. సౌదీతో కలిసి విరుచుకుపడ్డ అమెరికా**

2022 నుంచి ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం నడుస్తోంది . ఉక్రెయిన్‌కు ఐరోపా, అమెరికా నుంచి సహాయం అందుతున్నా.. రష్యాను సైనికంగా, ఆర్థికంగా దెబ్బతీయలేకపోయాయి. అందుకే ఇంధన ఎగుమతులతో పుతిన్ ప్రభుత్వం ఆర్జిస్తున్న ఆదాయాన్ని టార్గెట్ చేసేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. తాజా ప్రతిపాదనలు కూడా అందులో భాగమే. తమకు మద్దతు ఇవ్వాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికాలో పర్యటించిన నేపథ్యంలో సెనెట్‌లో ఈ ఓటింగ్ జరగడం గమనార్హం.

ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన దగ్గరి నుంచి పశ్చిమ దేశాల హెచ్చరికలను పట్టించుకోకుండా రష్యా (=బంంఖు) నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తోన్న సంగతి తెలిసిందే. డిస్కౌంట్ ధరలో భారత రిఫైనరీలకు ముడి చమురు లభిస్తోంది. చైనా, జపాన్‌తో పాటు కొన్ని ఐరోపా దేశాలు కూడా ఈ ఇంధనాన్ని కొంటున్నాయి. ఈ బిల్లు ఓకే అయితే భారత్‌పై పరోక్షంగా టారిఫ్‌ల ప్రభావం పడనుంది. ప్రస్తుతానికి వాణిజ్య ఒప్పందాల్లో ఎలాంటి మార్పులు లేవు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటు: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

బ్యారేజీలో 2..3 టీఎంసీలు నిల్వ చేయమంటే 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారని ప్రశ్నించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు.

## దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండుగ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,జూలై29: దేవాదాయశాఖ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, అర్చకుల సంక్షేమం, దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణను అమలుచేస్తున్నామని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు తెలిపారు. ఈ రోజు బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్(ఆడిటోరియం వేదికగా జరిగిన ఉద్యోగుల పదోన్నతుల కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరిలో 48 మంది ఉద్యోగులు గ్రేడ్ 3 ఈవోలుగా, ఇద్దరు గ్రేడ్ 2 ఈవోలుగా, ఒకరు గ్రేడ్ 1 ఈవోలుగా మంత్రి సురేఖ గారి చేతుల మీదుగా పదోన్నతుల ఉత్తర్వులను అందుకున్నారు. వీరితో పాటు అర్చక సంక్షేమ నిధి ద్వారా అర్హులైన 15 మంది అర్చకులకు (వారి కటుంబ సభ్యులు) పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీ, వివాహ రుణం మంజూరు ఉత్వర్వులను మంత్రి సురేఖ గారు అందించారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ డైరక్టర్ హనుమంతరావు, రాష్ట్ర దేవాలయ పాలనా సంస్థ డైరక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు, ఆర్‌జెసి రామకృష్ణారావు, డిప్యూటి కమిషనర్ వినోద్ రెడ్డి, అడిషనల్ కమిషనర్లు జ్యోతి, శ్రీనివాస్, ఈవోల సంఘం అధ్యక్షుడు నరేందర్, టెంపుల్ ఎంఎ÷-లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగారెడ్డి, తెలంగాణ దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, పలువురు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవాళ గ్రేడ్ 3 ఈవోలుగా పదోన్నతులు అందుకున్నవారితో కలిపి, గతంలో గ్రేడ్ 1, గ్రేడ్ 2 కేటగిరీల్లోనూ పదోన్నతులు ఇవ్వడం ద్వారా మొత్తం 168 మంది ఉద్యోగులకు కార్యనిర్వహణాధికారులుగా పదోన్నతి కల్పించి, ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. సరిగ్గా పది రోజుల క్రితం రవీంద్రభారతి వేదికగా వేదపండితులు, అర్చకులు, పరిచారకులు, డోలు, సన్నాయి కళాకారులు తదితర 191 ధార్మిక నియామక ఉత్తర్వులు అందజేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనమని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అర్చక సంక్షేమ నిధి కింద పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీని రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచడంతో పాటు అంత్యక్రియల సహాయాన్ని రూ.20 వేల నుంచి రూ.30 వేలకు

# హన్మాజీపేట, మల్లారం గ్రామాల్లో మూలవాగును పరిశీలించిన ప్రభుత్వ విప్

వేములవాడ/ప్రజాదివాస్ జూలై 29

వర్షాలతో రైతుల కళ్లలో ఆనందం నెలకొందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట, మల్లారం గ్రామాల్లో ఉదయం నుంచి కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఉధృతంగా ప్రవహిస్తున్న నక్కా వాగు ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా వాగు పరిసర ప్రాంతాల్లో రైతులతో మాట్లాడి వారి వ్యవసాయ పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు మర్రిపల్లి వేణు మాట్లాడుతూ నిన్నటి వరకు తనకు ఉన్న రెండు ఎకరాల్లో కేవలం ఒక ఎకరం మాత్రమే వరి నాటు వేశానని ఈరోజు నుండి కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో మరో ఎకరం సాగు చేయడానికి సన్నద్ధం చేస్తున్నట్లు తెలిపారు.. వర్షాలు కురవడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు..అనంతరం విప్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించడంతో ప్రభుత్వం అప్రమత్తమైందన్నారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో వ్యవసాయ, సాగునీటి, ఆరోగ్య తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు.వరి సాగుకు నీటి కొరత ఏర్పడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని కందులు, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటల సాగుపై రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి గిరి ప్రదక్షిణ నిర్వహించి రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించామని చెప్పారు.అదేవిధంగా జూలై 30, 31 మరియు ఆగస్టు 1 తేదీల్లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వరుణయాగాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరుకానున్నట్లు వెల్లడించారు.నిన్నటి నుంచి కురుస్తున్న వర్షాలతో హన్మాజీపేట ప్రాంతంలోని నక్కా వాగు ఉధృతంగా ప్రవహించడం రైతుల్లో కొత్త ఆశలు నింపిందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో నిరాశ చెందిన రైతులు ఇప్పుడు మిగిలిన భూముల్లోనూ దున్ని వరి నాట్లు వేస్తున్నారని తెలిపారు. వర్షాలు రావడంతో



పంటలపై మళ్లీ ఆశలు చిగురించాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.రాష్ట్రంలోని చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లు, బ్యారేజీలు, ప్రాజెక్టులు నిండిపోయి భూగర్భ జలాలు పెరగాలని, రైతులకు సమృద్ధిగా సాగునీరు అందాలని ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# కవిత్వానికే కాదు... ప్రజాస్వామ్యానికీ వన్నె తెచ్చిన మహోన్నత కల్పవృక్షం డాక్టర్ సి.నారాయణరెడ్డి

- అక్షర శిఖరం... పార్లమెంటరీ నిఖరం: సినారె బాల్యం నుండి రాజ్యసభ వరకు సువర్ణాధ్యాయం
- రాజ్యసభలో తెలుగు భాషా సంస్కృతులై గళమెత్తిన సినారె
- చట్టసభ వేదికగా ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం
- నేడు సినారె జయంతి వేడుకలు

వేములవాడ/ప్రజాదివాస్ జూలై 29

పద్మభూషణ్, జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి (సినారె) 1931 జూలై 29న తెలంగాణ రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మండలం హనుమాజీపేట గ్రామంలో జన్మించారు. ఆయన తండ్రి మల్లారెడ్డి రైతు మరియు విద్యాభిమాని, తల్లి బుచ్చమ్మ. సినారె బాల్యం హనుమాజీపేటలోని ప్రకృతి ఒడిలోనే సాగింది. గ్రామీణ వాతావరణం, పల్లె పదాలు ఆయనలోని కవిత్వ బీజాలకు ప్రాణం పోశాయి. ఆయన ప్రాథమిక విద్య హనుమాజీపేటలోనే సాగగా, మాధ్యమిక విద్యను సిరిసిల్లలో అభ్యసించారు. చిన్నతనంలోనే హరికథలు, పురాణ కాలక్షేపాలు, జానపద రూపకాల పట్ల ఆకర్షితులయ్యారు. ఉర్దూ మాధ్యమంలో చదువుకున్నప్పటికీ, మాతృభాష తెలుగుపై ఉన్న మక్కువతో తెలుగు సాహిత్యాన్ని విశేషంగా అధ్యయనం చేశారు. ఈ బాల్యపు అనుభవాలే తర్వాతి కాలంలో ఆయనను జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీతగా, మహాకవిగా తీర్చిదిద్దాయి.సినారె కేవలం కవిత్వాన్నే కాదు, సమున్నతమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కూడా తన సాహిత్య ప్రతిభతో పునీతం చేసిన అరుదైన మూర్తిమత్వం కలిగిన వ్యక్తి. ఒక కవి, భావుకుడు చట్టసభలలో అడుగుపెడితే సామాజిక సమస్యలపై ఏ విధంగా గళం విప్పుతారో, తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకు ఏ రీతిలో విజృంభిస్తారో నిరూపించిన మహోన్నత శిఖరం సినారె. 1997 నుండి 2003 వరకు రాజ్యసభ నామినేటెడ్ సభ్యుడిగా ఆయన అందించిన సేవలు భారత పార్లమెంటు చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం.సినారె రాజ్యసభలో అడుగుపెట్టిన కాలంలో పంజాబీ కవి కర్తార్ సింగ్ దుగ్గల్, ప్రముఖ సినీ దర్శకుడు మృణాల్ సేన్, సామాజిక కార్యకర్త నిర్మలాదేశ్ పాండే, పత్రికాధిపతి కుల్దీప్ నయ్యర్, అణు శాస్త్రవేత్త రాజా రామన్న, హాస్య బ్రహ్మ చో రామస్వామి వంటి దిగ్గజాలు సభను అలంకరించారు. ఆ రోజుల్లో సభలో చర్చల ప్రమాణాలు అత్యున్నత స్థాయిలో ఉండేవి. నామినేటెడ్ సభ్యుడిగా పదవి దక్కింది కదా అని అలసత్వంతో కాలక్షేపం చేయకుండా, పార్లమెంట్ సమావేశాలు జరిగినన్ని రోజులూ ఢిల్లీలోనే ఉంటూ సినారె ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించేవారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన వేసే



ప్రశ్నలు, ఇచ్చే ప్రత్యేక ప్రస్తావనలు అందరినీ ఆకట్టుకునేవి.సినారె రాజ్యసభలో మాట్లాడటానికి లేచి నిలబడ్డారంటే సభ అంతా నిశ్శబ్దంగా, ఆసక్తిగా వినేది. ఆయన హిందీ, ఉర్దూ, ఇంగ్లీషు భాషల్లో అనర్గళంగా మాట్లాడుతుంటే రాజ్యసభ పరవశించిపోయేది. మధ్యమధ్యలో ఆయన వినిపించే ఉర్దూ గజళు ్ళ, కవితాత్మక వాక్యాలు చర్చలను రసభరితం చేసేవి. శాస్త్రవేత్త రాజా రామన్న వంటి హేమాహేమీలు సైతం సినారె ఉర్దూ ప్రావీణ్యాన్ని, కవితాత్మక శైలిని వేనోళ్ల కొనియాడారంటే ఆయన సభా ప్రాంగణంలో సృష్టించిన ప్రభావం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.సాహిత్యానికి, సంస్కృతికి అత్యధిక ప్రాధాన్యమిచ్చే సినారె చట్టసభ వేదికగా ఎన్నో కీలక అంశాలను లేవనెత్తారు. పాఠశాలల్లో తెలుగు బోధన నిలిచిపోవడంపై తన ఆక్రోశాన్ని వెళ్లగక్కుతూ త్రిభాషా సూత్రాన్ని కచ్చితంగా అమలు చేయాలని పోరాడారు. ఇ-పాలనలో తెలుగు ప్రాధాన్యత, తెలుగు ఫాంట్లు, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి గురించి పార్లమెంటును నిలదీశారు. విదేశీ మ్యూజియంలలో భారతీయ సంస్కృతికి జరిగిన పరాభవాలు, బ్రిటిష్ మ్యూజియంలో మగ్గుతున్న భారతీయుల పురావస్తు ఆధారాలు, దస్తావేజుల పరిరక్షణ గురించి నిరంతరం ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ చదివిన రాజ్‌కోట్ పాఠశాల జీర్ణావస్థను, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మించిన కటక్ భవనాన్ని జాతీయ స్మారకంగా ప్రకటించాల్సిన అవసరాన్ని గుర్తింపజేశారు. హిందీ సాహిత్య దిగ్గజం మున్షీ ప్రేమ్‌చంద్ జన్మస్థలాన్ని జాతీయ చిహ్నంగా మార్చాలని డిమాండ్ చేశారు. తుంగభద్ర ప్రాజెక్ట్ వంతెనల వల్ల చారిత్రక హంపీ నిర్మాణాలకు ప్రమాదం వాటిల్లకుండా చర్యలు కోరడంతో పాటు, భాగ్యనగర వైభవం గోల్కొండ కోటను యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించాలని గళమెత్తింది సినారెనే.ప్రజా సమస్యలపై స్పందించడంలోనూ సినారె ఏమాత్రం వెనుకడుగు వేయలేదు. అంగన్‌వాడీ కార్యకర్తల గౌరవవేతనం పెంచాలని, రెండవ లేబర్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కరువు విలయతాండవం చేసినప్పుడు కేంద్రాన్ని ఆదుకోవాలని కోరారు. మానవ వనరుల శాఖ పార్లమెంటరీ కమిటీలలో చురుగ్గా పాల్గొంటూ, కేవలం కమిటీలు వేయడం కాదు నివేదికలను అమలు చేయాలని ప్రభుత్వాలకు హితవు పలికారు. పిల్లల కోసం ప్రత్యేక టీవీ ఛానెల్, నేషనల్ బుక్ ట్రస్ట్ నుండి పిల్లల పుస్తకాల విభాగానికి ప్రత్యేక ప్రాధాన్యత, మీడియాలో పెరుగుతున్న అశ్లీలత, హింసపై నియంత్రణ వంటి అంశాలపై ఆయన స్పష్టమైన సూచనలు చేశారు.ఒక దేశానికి అసలైన గుర్తింపు దాని సంస్కృతేనని నమ్మిన సినారె, విద్య అనేది కేవలం సమాచార కుప్ప కాదని, అది జీవితంలో జీర్ణించుకునేదిగా ఉండాలని స్పష్టం చేసేవారు. తాను ఏనాడూ రాజకీయ నాయకుడిగా ప్రవర్తించలేదు, ఒక కవిగా నిష్పాక్షికంగా సభను నడిపించానని ఆయన గర్వంగా చెప్పుకునేవారు. 'నిరాశ అనేది నా శబ్దకోశంలోనే లేదు' అని చాటుతూ, ముళ్లపై నడిచినా భావిని ఆహ్వానిస్తానని గజళ్ల ద్వారా నిత్య ఆశావాదాన్ని చాటారు.తొమ్మిదేళ్ల సుదీర్ఘ రాజ్యసభ పయనం ముగిసే రోజున ఆయన చేసిన ఆఖరి ప్రసంగం ఎంతో ఆర్ద్రతతో కూడుకున్నది. ఫిరోజ్ షా రోడ్‌లోని తన నివాసంలో పిట్టగోడపై ఉదయం వ్రాలిన ఆరు పక్షులు క్షణాల్లో ఎగిరిపోయినట్లే, రాజ్యసభలో తాను గడిపిన ఆరేళ్ల పదవీకాలం కూడా అంతే వేగంగా ఎగిరిపోయిందని భావుకతతో ముగించారు. భౌతికంగా మన మధ్య లేకపోయినా, తన అక్షర సంపదతో, సభలలో నిలబెట్టిన ప్రమాణాలతో, ఎందరో వర్ధమాన కవులకు, భావి తరాలకు ఆశ్రయాన్ని ఇచ్చే ఒక కల్పవృక్షంగా డాక్టర్ సి.నారాయణరెడ్డి చిరస్మరణీయుడై నిలిచిపోతారు.

# వర్షాన్ని సైతం లెక్కచేయని శ్రమజీవులకు అండగా...

- బావుసాయిపేట గ్రామపంచాయతీ సిబ్బందికి రైన్ కోట్లు పంపిణీ చేసిన ఉపసర్పంచ్ నవీన్....

కోనరావుపేట మండలం/ ప్రజాదివాస్ జూలై 29



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, ప్రతికూల వాతావరణాన్ని సైతం లెక్కచేయకుండా గ్రామ స్వచ్ఛత, అభివృద్ధి కోసం శ్రమిస్తున్న పంచాయతీ సిబ్బంది సంక్షేమానికి బావుసాయిపేట గ్రామం నిలయంగా మారింది. నిత్యం ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు శ్రమిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది ఇబ్బంది పడకూడదన్న సత్సంకల్పంతో ఆ గ్రామ ఉపసర్పంచ్ తిక్కల నవీన్ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. గ్రామంలో వర్షం కురుస్తున్న సమయాల్లోనూ పనులు చేయాల్సి వస్తున్న సిబ్బంది ఆరోగ్యాన్ని, భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆయన స్వయంగా కార్మికులకు రైన్ కోట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ నవీన్ మాట్లాడుతూ, వాతావరణం ఎలా ఉన్నా గ్రామం బాగుకోసం నిరంతరం చెమటోడ్చే సిబ్బంది మనోధైర్యమే మన గ్రామానికి శ్రీరామరక్ష. వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత, అని పేర్కొన్నారు. తమను గుర్తించి రైన్ కోట్లు అందించిన ఉపసర్పంచ్‌కు గ్రామపంచాయతీ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# గురు పౌర్ణమి వేడుకల్లో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు


వేములవాడ/ప్రజాదివాస్ జూలై 29



గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడింది. బుధవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు దంపతులు కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుల వేద మంత్రోచ్చారణల నడుమ శ్రీ సాయిబాబా వారికి మహాన్యాసపూర్వక అభిషేకం జరిపించి, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ... గురు పౌర్ణమి శుభవేళ వేములవాడ పట్టణ ప్రజలందరికీ సాయినాథుని దివ్య ఆశీస్సులు లభించాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ, ఆలయ కమిటీ ప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిరిసిల్ల కలెక్టరేట్ చౌరస్తాలో నేతన్నల బతుకుచిత్రం...రేపు ప్రారంభం...

రాజన్న సిరిసిల్ల జిల్లా /ప్రజాదివాస్ జూలై 29



తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయ లాంటి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నేతన్నల శ్రమను, వారి జీవిత సత్యాన్ని కళ్లకు కట్టేలా అద్భుతమైన శిల్పాలతో కూడిన 'నేతన్న బతుకు చిత్రం' జోట సర్కిల్ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది...సిరిసిల్ల కలెక్టరేట్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ఈ సుందరమైన ప్రాంగణం జిల్లా ప్రజలను, ముఖ్యంగా వస్త్ర పరిశ్రమ కార్మికులను ఎంతగానో ఆకట్టుకుంటోంది...చేనేత కార్మికుల నిత్య జీవితాన్ని, వారి కష్టాన్ని అద్భుతంగా తిబింబిస్తున్నాయి. మధ్యలో నిలబెట్టిన నేత కార్మికుల పనిలో వాడే జోట ఈ ప్రాంతానికే ప్రధాన ఆకర్షణగా నిలిచింది....దారాలను తయారు చేసే విధానం, రాట్నం తిప్పడం, మగ్గం నేసే దృశ్యాలు, కుండలతో రంగులు అద్దే పద్ధతులను శిల్పాల రూపంలో అత్యంత సహజంగా మలిచారు. మహిళలు దారాలను సద్దుతూ, నేత రంగంలో తమ వంతు భాగస్వామ్యాన్ని అందిస్తున్న తీరును ప్రతిబింబించే విగ్రహాలు ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తున్నాయి...చుట్టూ పచ్చని గ్రీనరీ, ఆకట్టుకునే నీటి ఫౌంటైన్ల నడుమ రూపుదిద్దుకున్న ఈ 'నేతన్న బతుకు చిత్రం' జోట ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది...

## పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించిన సర్పంచ్ A.T. యాదవ్

**- శబాష్‌పల్లి గ్రామాభివృద్ధే ధ్యేయం.. సమస్యల పరిష్కారానికి గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానాలు**
**- విద్యార్థులకు, చిన్నారులకు పోషకాహారం సమర్థవంతంగా అందించాలి: సర్పంచ్ A.T. యాదవ్**



వేములవాడ/ప్రజాదివాస్ జూలై 29
వేములవాడ అర్బన్ మండలం శబాష్ పల్లి గ్రామంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఞూ.ు. యాదవ్ పాల్గొని గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులకు అందిస్తున్న మిడ్ డే మీల్స్ (మధ్యాహ్న భోజనం) నాణ్యతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా రుచికరమైన, శుభ్రమైన భోజనం అందించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.అలాగే గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను కూడా సర్పంచ్ సందర్శించి, అక్కడ చిన్నపిల్లలు మరియు గర్భిణులకు పంపిణీ చేస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. చిన్నారులకు పౌష్టికాహారం సమర్థవంతంగా అందేలా చూడాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామసభలో గ్రామస్తులు లేవనెత్తిన పలు సమస్యలపై సమగ్రంగా చర్చించి, వాటి పరిష్కారానికి గాను ఏకగ్రీవ తీర్మానాలు ఆమోదించారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని ఞూ.ు. యాదవ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## కొండగట్టు గిరి ప్రదక్షిణలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**- గురుపూర్ణిమ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న విప్.. రాష్ట్ర సుభిక్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు**







జగిత్యాల జిల్లా మల్యాల మండలం/ ప్రజాదివాస్ జూలై 29
జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధిలో గురుపూర్ణిమ పర్వదినం సందర్భంగా నిర్వహించిన గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, డాక్టర్ సంజయ్ కుమార్‌లతో కలిసి గిరి ప్రదక్షిణ నిర్వహించారు.అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆది శ్రీనివాస్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పొలాలు పచ్చగా కళకళలాడాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. రైతాంగం ఆర్థికంగా బలోపేతం కావాలని, వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని వేడుకున్నారు.అలాగే తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. గురుపూర్ణిమ సందర్భంగా కొండగట్టు క్షేత్రానికి తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి: చైర్మన్ పుల్కం రాజు

**- శాత్రాజూపల్లి రోడ్డులో గల కల్వర్టు వద్ద జేసీబీతో మురుగు, చెత్త చెదారం తొలగింపు!**

వేములవాడ/ప్రజాదివాస్ జూలై 29
పాత ఇళ్ల ప్రజలు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలి.. ప్రమాదాల వేళ మున్సిపల్, పోలీస్ శాఖలకు సమాచారం ఇవ్వాలి గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వేములవాడ పట్టణంలోని 15వ వార్డు శాత్రాజుపల్లి ప్రధాన రహదారి లో గల కల్వర్ట్ ప్రాంతాన్ని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, పట్టణ కౌన్సిలర్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షపు నీరు నిలిచిపోయిన ప్రాంతాలను పరిశీలించి, కాలువల్లో నీటి ప్రవాహానికి ఆటంకంగా మారిన పిచ్చి మొక్కలు, మురుగు మరియు చెత్తాచెదారాన్ని జేసీబీ సహాయంతో తక్షణమే తొలగించారు. వరద నీరు సాఫీగా సాగిపోయేలా చర్యలు చేపట్టి, స్థానికులకు ఎలాంటి తీవ్ర ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. వర్షాల దృష్ట్యా పట్టణ ప్రజలందరూ తగిన జాగ్రత్తలు వహిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా శిథిలావస్థకు చేరుకున్న పాత ఇళ్లలో నివాసముంటున్న ప్రజలు సురక్షిత ప్రాంతాలకు మారాలని కోరారు. వర్షాల వల్ల ఎలాంటి అత్యవసర పరిస్థితి లేదా ప్రమాదం ఏర్పడినా వెంటనే మున్సిపల్ సిబ్బందికి గానీ, పోలీస్ శాఖ అధికారులకు గానీ సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వర్షాకాలం



ముగిసే వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయక చర్యలు అందించడానికి మున్సిపల్ యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, పట్టణ కౌన్సిలర్లు అన్నారపు శ్రీనివాస్, కొక్కుల బాలకృష్ణ, కొండ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు..

# గంభీరావుపేటలో తాళం వేసిన ఇంట్లో 8 తులాల బంగారం, నగదు అపహరణ!

**- ఆస్పత్రికి వెళ్లొచ్చేలోపే దొంగతనానికి పాల్పడిన దుండగులు!**
**- దర్యాప్తు చేపట్టిన డిఎస్పి నాగేంద్ర చారి, సీఐ వెంకటేష్**

గంభీరావుపేట మండలం/ ప్రజాదివాస్ జూలై 29
గంభీరావుపేట మండల కేంద్రంలో తాళం వేసి ఉన్న ఇంట్లో దుండగులు చోరీకి పాల్పడిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. బాధితుల కథనం ప్రకారం.. గంభీరావుపేటకు చెందిన పత్తి స్వామి తన మామ అనారోగ్యానికి గురికావడంతో ఆయనను చూసేందుకు రెండు రోజుల క్రితం కుటుంబ సభ్యులంతా



కరీంనగర్‌లోని ఒక ఆస్పత్రికి వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉండటాన్ని అదనుగా చూసుకున్న దొంగలు, ప్రధాన ద్వారా నికి ఉన్న తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. ఇంట్లోని బీరువాను తెరిచి సుమారు 8 తులాల బంగారం, 15 తులాల వెండి ఆభరణాలతో పాటు రూ.30 వేల నగదును దోచుకెళ్లారు. బుధవారం ఉదయం సదరు ఇంటి లోపలికి, బయటికి కోతులు వెళ్తుండటాన్ని గమనించిన పొరుగువారు అనుమానంతో ఇంటి వారిని పిలిచారు. లోపలి నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో యజమాని స్వామికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. తాము కరీంనగర్‌లో ఉన్నామని ఆయన చెప్పడంతో, స్థానికులు దగ్గరికెళ్లి పరిశీలించగా తాళాలు విరగ్గొట్టి తలుపులు తెరిచి ఉండటం కనిపించింది. వెంటనే సమాచారం అందుకున్న డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ వెంకటేష్, ఎస్సై శ్రీకాంత్ సంఘటనా స్థలానికి చేరుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, పూర్తి వివరాలతో దర్యాప్తు వేగవంతం చేస్తామని పోలీసులు తెలిపారు.

# ఘనంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ జన్మదిన వేడుకలు!

**- మారుతి సాగర్ పుట్టినరోజు వేడుకలు.. వేములవాడలో అన్నదానం, రోగులకు పండ్ల పంపిణీ!**
**- ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

వేములవాడ/ప్రజాదివాస్ జూలై 29
తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ జన్మదిన వేడుకలను బుధవారం వేములవాడ పట్టణంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ



భీమేశ్వర స్వామి ఆలయంలో మారుతి సాగర్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సమీపంలో నిరుపేదలకు అన్నదానం చేపట్టి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ.. మారుతి సాగర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పాత్రికేయుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల అమలు, సమస్యల పరిష్కారానికి ఆయన రాష్ట్రవ్యాప్తంగా విశేష సేవలందిస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తూ, ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం భాస్కర్ రెడ్డి, ప్రతినిధులు మాకాసి కార్తీక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ జన్మదిన వేడుకలు

**- జర్నలిస్టుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా మారుతి సాగర్ పోరాటం: జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా**

వేములవాడ / ప్రజాదివాస్ జూలై 29
తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు జర్నలిస్టుల హక్కుల సాధన, సంక్షేమం, అక్రిడిటేషన్ల మంజూరు మరియు వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ పాత్రికేయులకు అండగా నిలుస్తున్న టీయూడబ్ల్యూజే (ఖఔజీ ఎ-143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ జన్మదిన వేడుకలను బుధవారం వేములవాడ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కేక్ కట్ చేసి సాగర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా లాయక్ పాషా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమ సమయంలో జర్నలిస్టుల గొంతుకగా నిలిచిన మారుతి సాగర్, స్వరాష్ట్రంలోనూ మీడియా ప్రతినిధుల హక్కులు, సంక్షేమ పథకాల అమలు, వృత్తి గౌరవం పెంపు కోసం అహరహం కృషి చేస్తున్నారని కొనియాడారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలోనూ, సంఘాన్ని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయడంలోనూ ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఆయురారోగ్యాలతో చిరకాలం జీవిస్తూ జర్నలిస్టు సమాజానికి మరిన్ని



సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, పలువురు విలేకరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం..

**-143 మంది పోలీసులతో భారీ వాహనాల తనిఖీలు14 వాహనాల స్వాధీనం**

**-రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలనపై ప్రజలకు అవగాహన**



ప్రజాదివాస్

ప్రజల భాగస్వామ్యంతో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో బాన్సువాడ పట్టణంలోని రాజారాం దుబ్బ కాలనీలో బుధవారం ఉదయం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను నిర్వహించారు. బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 143 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. మొత్తం 128 వాహనాలను పరిశీలించగా, వాటిలో 8 కార్లు, 18 ఆటోలు, 102 మోటార్ సైకిళ్లు ఉన్నాయి. సరైన పత్రాలు లేని 13 మోటార్ సైకిళ్లు, ఒక ఆటోను స్వాధీనం చేసుకుని వాటిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రజలకు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదని సూచించారు. అలాగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ విట్టల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సహకారంతోనే శాంతిభద్రతలను సమర్థవంతంగా కాపాడగలమన్నారు. కాలనీలు, గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. యువత మాదకద్రవ్యాలు, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాలను నివారించాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డివిజన్ సీఐలు శ్రీధర్, తిరుపతయ్య, రవికుమార్, ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# ప్రమాదకరంగా మారిన బీబీపేట్ వంతెన..

**-కొత్త బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తుల డిమాండ్**

ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉన్న వంతెన ప్రమాదకరంగా మారడంతో వెంటనే కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మాజీ ఎంపీటీసీ కొరివి నీరజ నర్సింలు డిమాండ్ చేశారు. గత వర్షాకాలంలో వంతెన దెబ్బతినడంతో తాత్కాలికంగా రోడ్డును పునరుద్ధరించినప్పటికీ, ప్రస్తుతం మళ్లీ వర్షాలు కురవడంతో రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ మార్గంలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, ఇప్పటికే పలుమార్లు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీబీపేట్ నాలుగు జిల్లాలను అనుసంధానించే కీలక కూడలి కావడంతో కామారెడ్డి, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, మెదక్ జిల్లాలకు చెందిన వేలాది మంది ప్రజలు ప్రతిరోజూ ఇదే మార్గంలో ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. ఇంత ప్రాధాన్యత కలిగిన రహదారిపై దెబ్బతిన్న వంతెనను నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమన్నారు. ప్రజల సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించాలని, ప్రతి అంశాన్ని రాజకీయ కోణంలో చూడకుండా ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయం వచ్చినప్పుడే ప్రజలను గుర్తు చేసుకోవడం సరైన విధానం కాదని, ఇలాంటి నిర్లక్ష్యం కొనసాగితే ప్రభుత్వాలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగే



అవకాశం ఉందని హెచ్చరించారు. బీబీపేట్ గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ఈ వంతెన స్థానంలో శాశ్వతంగా కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రహదారిని సురక్షితంగా మార్చాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# రెయిన్‌బో బ్లడ్ బ్యాంకును ప్రారంభించిన డీఎస్పీ మధుసూదన్..

**- రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, స్వచ్ఛంద రక్తదాతలు ముందుకు రావాలని పిలుపు**

ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రామారెడ్డి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రెయిన్‌బో బ్లడ్ బ్యాంకును జిల్లా డీఎస్పీ మధుసూదన్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరహరి బుధవారం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదాతలను అభినందించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మధుసూదన్ మాట్లాడుతూ, వైద్యరంగం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ఇప్పటికీ ప్రత్యామ్నాయం లేదన్నారు. ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రసవాలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు రక్తం అత్యవసరంగా అవసరమవుతుందని, స్వచ్ఛంద రక్తదాతలు ముందుకు వస్తేనే అవసరమైన వారికి సకాలంలో రక్తం అందించగలమని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు మాట్లాడుతూ, రక్తం అందక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం అవసరమవుతుందని, అలాంటి చిన్నారుల జీవితాలను కాపాడేందుకు స్వచ్ఛంద రక్తదాతలు పెద్ద ఎత్తున ముందుకు రావాలని కోరారు. నూతనంగా బ్లడ్ బ్యాంకును ఏర్పాటు చేసిన యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో సెంట్రల్ ఆర్మ్ పరామిలిటరీ ఫోర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.డి. గౌస్ ఉద్దీన్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ బండి ప్రభాకర్ (వైఎస్ఎఫ్), మోతాజీ బాలకృష్ణరావు, మాజీ సైనికుడు రంజిత్ రెడ్డి, కానిస్టేబుల్ బద్రి తదితరులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. రక్తదానం చేసిన వారికి డీఎస్పీ మధుసూదన్, సీఐ నరహరి ప్రశంసాపత్రాలు, ఉత్తమ రక్తదాత పురస్కారాలు అందజేసి సన్మానించారు. దేశ రక్షణతో పాటు ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం చేయడం గొప్ప సేవ



అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మల్లికార్జునరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సంతోష్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ చంద్రశేఖర్, డాక్టర్ అజయ్ పేరాల, ఐవీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలువేరి మారుతి, ఆర్‌కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి, 24వ వార్డు కౌన్సిలర్ డాకి అరవింద్ రాజ్, బ్లడ్ బ్యాంక్ యాజమాన్యం సభ్యులు ససాల రాజు, భట్టు భరద్వాజ్, సైఫ్ నజీర్‌తో పాటు వైద్య సిబ్బంది, రక్తదాతలు పాల్గొన్నారు.

# రోడ్డుపైనే ఉప్పొంగి ప్రవహిస్తుంది మాణిక్యపురం వాగు

ప్రజాదివాస్

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నిన్నటి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తిర్యానీ మండలంలోని మాణిక్యపురం వాగు రోడ్డుపై వరద నీరు ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో రహదారిపై నీరు చేరి ఇరువైపులా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టి, ప్రజలు వాగును దాటే ప్రయత్నం చేయకుండా అప్రమత్తంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.




# జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీల్లో సత్తా చాటిన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు..

ప్రజాదివాస్



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి కళాశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ నెల 27న కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో కళాశాలకు చెందిన విద్యార్థినులు వివిధ విభాగాల్లో పాల్గొని పలు పతకాలను కైవసం చేసుకున్నారు. జావెలిన్ త్రో ఉమెన్స్ విభాగంలో ఎం. అమృత బంగారు పతకం సాధించగా, అండర్-20 విభాగంలో బి. నవ్య గోల్డ్ మెడల్‌ను గెలుచుకుంది. అండర్-18 విభాగంలో కే. స్వప్న సిల్వర్ మెడల్, ఎం. మహేశ్వరి బ్రాంజ్ మెడల్ సాధించి తమ ప్రతిభను చాటారు. విద్యార్థినుల విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కృష్ణవేణి, ఫిజికల్ డైరెక్టర్ రమాదేవితో పాటు అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు. క్రీడల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థినులను అభినందిస్తూ, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ఇదే స్ఫూర్తితో రాణించాలని ఆకాంక్షించారు. కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థినుల విజయాన్ని అధ్యాపకులు, సహచర విద్యార్థులు ఆనందంగా స్వాగతించారు.

# ముస్తాబాద్ గురు పౌర్ణమి సందర్భంగా

**- బిజెపి నాయకులు గురుపూజ మహోత్సవం**

**- ముఖ్య అతిథిగా రెడ్డబోయిన గోపి బిజెపి జిల్లా అధ్యక్షులు**

ముస్తాబాద్/ జులై 29 ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి దేవాలయం, వాసు దేవాలయం గల గురువులకు బీజేపీ ధార్మిక సెల్ అధ్యక్షులు సత్యనారాయణ ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండలంలోని బందనకల్ వాసుదేవ ఆశ్రమం రుక్మిణి వేణుగోపాల ఆలయ పూజ కార్యక్రమాల అనంతరం గురు పౌర్ణమి సందర్భంగా రేపాక రామశర్మ గురు పూజోత్సవం చేసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. తదనంతరం ముస్తాబాద్ హరిహర పుత్రా అయ్యప్ప స్వామి దేవాలయ పూజ్య శ్రీ రాజు గురు స్వామిని పూజించి వారి ఆశీర్వాదములు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డ బోయిన గోపి ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్లా క్రాంతి కుమార్,గంభీరావు పేట మండల అధ్యక్షులు కోడె రమేష్,ప్రధాన కార్యదర్శిలు ఎదునూరి గోపి,బుచ్చెల్లి మహేశ్వరి,కోశాదికారి జిల్లెళ్ళ మల్లేష్, గూడెం ఉప సర్పంచ్ దగ్గు నవీన్,తోట్ల మల్లేష్ యాదవ్,మండలం ఉపాధ్యక్షులు చికోటి మహేష్, శ్రీనివాస్,బీజేపీ సీనియర్ నాయకులు కస్తూరి గాల్ రెడ్డి,కరెడ్ల రమేష్,కస్తూరి కార్తీక్ రెడ్డి,బూత్ అధ్యక్షులు,దీటి సత్యం,నిరటి సాయికుమార్, రాగుల వంశీ,వినయ్ చల్ల శివకృష్ణ,ఆకాష్, వెంకటేష్, పున్నం అనిల్,శ్యామ్ బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# రేపు జిల్లాలో మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ.

వేములవాడ/ ప్రజాదివాస్ జూలై 29



గురువారం రోజున వేములవాడ, సిరిసిల్ల లో మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈసందర్భంగా బుధవారం రోజున సాయంత్రం సిరిసిల్ల లోని రగుడు బై పాస్ జంక్షన్,బస్ షెల్టర్ ప్రాంతాలను, వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువులో ట్యాంక్ బండ్ పార్క్ ప్రాంతాలను ఎస్పీ స్వయంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎస్పీ వెంట డిఎస్పీ లు నాగేంద్రచారి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ వెంకటేశ్వర్లు, సి.ఐ లు శ్రీనివాస్, వీరప్రసాద్, ఎస్.ఐ లు సిబ్బంది ఉన్నారు.

## పాల్వంచ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నాగరాజు ఎన్నిక..

-గ్రామాల సమస్యల పరిష్కారానికి అధికారులకు షబ్బీర్ అలీ ఆదేశాలు

ప్రజాదివాస్



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీని పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు సమావేశమై మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా బండ రమేశ్వర్‌పల్లి గ్రామ సర్పంచ్ నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న అభివృద్ధి, మౌలిక సదుపాయాల సమస్యలను సర్పంచులు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై స్పందించిన ఆయన సంబంధిత శాఖల అధికారులతో వెంటనే మాట్లాడి, గ్రామాల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లె రమేష్ గౌడ్, వాడి గ్రామ సర్పంచ్ నర్సారెడ్డి, పాల్వంచ సర్పంచ్ శేఖర్, సింగారాయిపల్లి సర్పంచ్ లత--అంజయ్య, ఇస్సాయిపేట సర్పంచ్ లలిత--నర్సింలు, ఆరెపల్లి సర్పంచ్ జ్యోతి--భూమయ్య, మంథని దేవునిపల్లి సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, భవానీపేట తాండా సర్పంచ్ తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి పంచాయతీ సర్పంచులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

- పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల
- పాల్వంచ మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న కొత్వాల

ప్రజాదివాస్



గ్రామాల అభివృద్ధి స్థానిక సమస్యల పరిష్కారం వలననే సాధ్యమవుతుందని, గ్రామాల అభివృద్ధికి పంచాయతీ సర్పంచులు, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల సర్వసభ్య సమావేశం మంగళవారం సాయంత్రం ఎం.పీ.డీ.వో కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ పంచాయతీ సర్పంచులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ప్రజలు చెప్పిన సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు కురవడం లేదని వరి పంటకు రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా తగు జాగ్రత్తలు సూచించాలన్నారు. త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది అవ్వకుండా భూగర్భ జలాలు పెంపొందించే విధంగా జలసిరి ఇంకుడు గుంతలు వేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఓటర్ల జాబితా సవరణ సర్ లో ఓటర్ల నమోదుకు సమయం సమీపిస్తున్నందున ఆగస్టు 3వ తేదీ లోపు ఓటర్లు నమోదుకు సహకరించాలని కొత్వాలన్నారు .ఈ కార్యక్రమంలో జడ్పీ.సీ.ఈ.వో నాగలక్ష్మి, ఎం.పీ.డీ.వో రాజారావు, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, రూరల్ ఎస్సై సురేష్, సి.డి.పి.ఓ లక్ష్మీ ప్రసన్న, వ్యవసాయ శాఖ అధికారి పి.శంభోశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ కెవిఆర్ కళాశాల సమీపంలో ఉన్న సంజీవిని హాస్పిటల్ లో ఉచిత వైద్య శిబిరం

ప్రజాదివాస్



విజయవాడ కి చెందిన పెదేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ డా . ఆకాష్ పల్లెం ఆధ్వర్యంలో నందిగామ సంజీవి హాస్పిటల్ లో డా . దివ్య బొగ్గవరపు సౌజన్యం తో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 120 మంది వరకు చికిత్స చేయించుకున్నారు అని తెలిపారు వైద్య శిబిరంలో 2 డి ఎకో ( గుండె స్కాన్ ) ఈసిజి మందులు ఉచితం పంపిణీ చేశామని తెలిపారు

## సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్..

- ప్రజాసేవే పోలీసు విధి.. ప్రతి ఫిర్యాదుకు సత్వర న్యాయం అందించాలి: జిల్లా ఎస్పీ

ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ యం.రాజేష్ చంద్ర, ఐపీఎస్ బుధవారం సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్, రైటర్ రూమ్, వివిధ రికార్డులు, సీసీటీఎన్ఎస్ నిర్వహణ, ఇతర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమై విధుల నిర్వహణ, ప్రజాసేవ, నేర నియంత్రణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై పలు కీలక సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పరిశుభ్రమైన పోలీస్ స్టేషన్ సమర్థవంతమైన పోలీసింగ్‌కు పునాది అని అన్నారు. పరిశుభ్రత సిబ్బందిలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించి, విధుల నిర్వహణలో మరింత సమర్థతను తీసుకువస్తుందని పేర్కొన్నారు. ప్రతి పోలీసు ఉద్యోగి తన ఆరోగ్యంపై శ్రద్ధ చూపడంతో పాటు కుటుంబ సభ్యులతో సమయం గడపాలని, పిల్లల్లో మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించేలా తల్లిదండ్రులు ఆదర్శంగా ఉండాలని సూచించారు. జూదం, ఆన్‌లైన్ గేమింగ్ వంటి వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, వ్యక్తిగత క్రమశిక్షణే వృత్తిపరమైన నిబద్ధతకు పునాదిగా నిలుస్తుందని ఎస్పీ స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యే ప్రతి కేసు, ప్రతి పిటిషన్‌ను తప్పనిసరిగా సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని ఆదేశించారు. అలాగే జిల్లా కార్యాలయం నుంచి జారీ అయ్యే సూచనలు రోల్‌కాల్‌లో సిబ్బందికి సక్రమంగా తెలియజేస్తున్నారా అనే విషయాన్ని స్వయంగా పోలీసు సిబ్బందిని ప్రశ్నించి తెలుసుకుని వారితో విస్తృతంగా చర్చించారు. ప్రజాసేవే పోలీసు విధి అనే భావనతో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించిన జిల్లా ఎస్పీ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా వి.పి.ఓలు తమ గ్రామాలను తరచూ సందర్శించి స్థానిక పరిస్థితులపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, కీలక సమాచారం లభించిన వెంటనే సంబంధిత అధికారులకు చేరవేయాలని ఆదేశించారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు, పిటిషన్‌ను నమోదు చేసి నిష్పాక్షికంగా విచారణ నిర్వహించి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు



తీసుకోవాలని సూచించారు. అలాగే స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తుల కదలికలు, జీవన విధానం, కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగిస్తూ నేర నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేసే ప్రతి పోలీసు ఉద్యోగి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా, పోలీసు శాఖకు మంచి పేరు తీసుకువచ్చేలా కర్తవ్యనిష్ఠతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర సూచించారు. ఈ తనిఖీలో సదాశివనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. సంతోష్ కుమార్, ఎస్ఐ ఎం. పుష్పరాజ్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఘన విజయం

- 60 మంది యువత రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు వైద్యుల ప్రశంసలు





ప్రజాదివాస్

గురుపౌర్ణమి పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, వినాయకపురం గ్రామంలోని ఉమా చంద్ర ఫంక్షన్ హాల్ వద్ద బిర్రం వెంకటేశ్వరావు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఘనవిజయం సాధించింది. ఈ సేవా కార్యక్రమంలో 60 మంది యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. రక్తదాన శిబిరానికి అశ్వారావుపేట ఏరియా హాస్పిటల్ (ఏ హెచ్) మరియు భద్రాచలం ఏరియా హాస్పిటల్ (ఏ హెచ్)కు చెందిన వైద్యులు, వైద్య సిబ్బంది ప్రత్యేకంగా హాజరై శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. రక్తదానం చేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని ముందుగా పరిశీలించి, రక్తపోటు, హిమోగ్లోబిన్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మాత్రమే రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో డా. మౌనిక (ఎంఎస్--ఓబీజీ, ఆర్ఎంఓ), డా. గోపాలకృష్ణ (ఎంబీబీఎస్, సివిల్ అసిస్టెంట్), గణేష్ (ఎఫ్‌సీఏ), సిస్టర్ మేరీ సృజన, శిరీష (పీసీ), మహేష్ (అంబులెన్స్ డ్రైవర్), ఎడిల్టన్ దాలు (ల్యాబ్), ఎల్.టి. శ్రీనివాసరావు తదితర వైద్య సిబ్బంది రక్తదాతలకు సేవలందిస్తూ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుమార్లు రక్తదానం చేసిన ప్రాణదాతలను ప్రత్యేకంగా అభినందించారు. రుద్ర సతీష్ తన 40వ సారి, రామినేని రమేష్ బాబు 15వ సారి, లోకం అశ్విని కుమార్ 8వ సారి, అల్లం శివగణేష్ 7వ సారి, ఉప్పల వినయ్ కుమార్ 6వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. అలాగే ఆది ప్రశాంత్ మరియు బి. మంగరాజు (ఆసుపాక) కూడా పలుమార్లు రక్తదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. ఇటువంటి ప్రాణదాతలు సమాజానికి స్ఫూర్తిదాయకమని వైద్యులు, నిర్వాహకులు ప్రశంసించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రమాద బాధితులు, గర్భిణీలు, శస్త్రచికిత్సలు చేయించుకునే రోగులకు ఈ రక్తం ఎంతో ఉపయోగపడుతుందని వైద్యులు తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన అన్న సమారాధనలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా ఆశీస్సులు పొంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల ప్రసాద్, ఉప్పల మురళి, గ్రామ సర్పంచ్ కొవ్వశి రాజు, లోకం సాంబశివరావు, మారుతి లక్ష్మణరావు, ఉప్పల నాగమహేశ్వరరావు, బిర్రం రాజేష్, బిర్రం ఉదయ్ కుమార్, లోకం అశ్విని, ఉప్పల సుదర్శన్‌రావుతో పాటు గ్రామ పెద్దలు, యువత, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరిగా నిర్వాహకులు మాట్లాడుతూ, "రక్తదానం అనేది ఒక ప్రాణాన్ని కాపాడే మహాదానం. మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ఎంతోమంది జీవితాల్లో ఆశను నింపుతుంది. యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో మరింత ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు. "రక్తదానం -- మహాదానం... మానవ సేవే మాధవ సేవ" అనే సందేశాన్ని చాటిచెప్పిన ఈ మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం వినాయకపురం గ్రామ చరిత్రలో చిరస్మరణీయమైన సేవా కార్యక్రమంగా నిలిచిందని గ్రామ ప్రజలు, వైద్యులు మరియు పాల్గొన్న వారు కొనియాడారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న అన్వర్‌కు అండగా కాసాని పద్మ

ప్రజాదివాస్



అన్వర్‌కు మెరుగైన చికిత్స అందించడంలో చొరవ చూపిన కౌన్సిలర్ డా. ఉదయ జ్యోతి రూ.5 వేల ఆర్థిక సాయం అందించి కుటుంబానికి భరోసా

): అశ్వారావుపేట పట్టణంలోని షిరిడీ సాయి నగర్‌కు చెందిన అన్వర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న 14వ వార్డు కౌన్సిలర్ డా. ఉదయ జ్యోతి ఉస్మానియా ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, ఆయనకు మెరుగైన వైద్య చికిత్స అందేలా అవసరమైన చర్యలు చేపట్టారు.

ఇదిలా ఉండగా, అన్వర్ భార్య ఖాసీంబీ తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరిస్తూబీ ఆర్ ఎస్ నాయకురాలు కాసాని పద్మను కలిసి ఆర్థిక సహాయం కోరారు. ఆమె పరిస్థితిని అర్థం చేసుకున్న కాసాని పద్మ మానవతా దృక్పథంతో వెంటనే రూ.5,000 ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా స్థానికులు కాసాని పద్మ సేవా భావాన్ని అభినందిస్తూ, అన్వర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ అంకిత్

ప్రజాదివాస్
రానున్న 36 గంటల్లో భారీ వర్షాల అవకాశం అన్ని శాఖల అధికారులు కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలి రానున్న 36 గంటల్లో వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. భారీ వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి, భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాల హెచ్చరికల దృష్ట్యా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమ కార్యస్థానాల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వరద ముంపునకు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అక్కడ



నివసిస్తున్న ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భారీ వరద ప్రవాహం సమయంలో నదులు, వాగులు, కాలువలు, చెరువులు వంటి జలవనరుల వద్దకు వెళ్లకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, నీటి ప్రవాహాన్ని దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించవద్దని సూచించారు. అలాగే రహదారులు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్న ప్రాంతాల్లో ప్రజలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా తాగునీరు కలుషితమయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని సురక్షిత తాగునీటి సరఫరాకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందించాలని కలెక్టర్ అన్నారు . గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన సందర్భాల్లో ఆసుపత్రుల్లో వైద్య సేవలకు ఆటంకం కలగకుండా అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని వైద్య, ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రసవ సమయం సమీపించిన గర్భిణీలను ముందుగానే సమీప ఆసుపత్రులు లేదా గర్భిణీ వసతి కేంద్రాలకు తరలించి అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.

# వర్షాకాలం నేపథ్యంలో రోడ్లు, డ్రైనేజీలకు వెంటనే మరమ్మత్తులు చేయాలి..

**– మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్‌కు బీజేపీ కౌన్సిలర్ల వినతి**

ప్రజాదివాస్
వర్షాకాలంలో పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని కామారెడ్డి పట్టణంలోని పలు వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని బీజేపీ కౌన్సిలర్లు మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ (డీఈ)కు వినతిపత్రం సమర్పించారు. అలాగే ఆషాఢం బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయాల పరిసరాల్లో మొరం వేయించి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్లు మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా పట్టణంలోని అనేక రహదారులు దెబ్బతిన్నాయని, రోడ్లపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా పలు వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి వచ్చి పారుతోందని, దీంతో దుర్వాసనతో పాటు అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం కూడా ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. రోడ్లకు తక్షణమే ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టి, అవసరమైన ప్రాంతాల్లో మొరం వేయించాలని, ప్రజలకు



ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అలాగే బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఆలయాల పరిసరాల్లో బురద లేకుండా మొరం వేయించి, పరిశుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. పట్టణ ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపి అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బీజేపీ కౌన్సిలర్లు కోరారు.

# గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహణ..

**– భక్తులకు మధుసూదనానంద సరస్వతి స్వామి ఆశీస్సులు**

ప్రజాదివాస్
వ్యాస మహర్షి జయంతిని పురస్కరించుకొని గురు పౌర్ణమి వేడుకలు కర్ణాటక రాష్ట్రంలోని బసవకళ్యాణలో గల సదానంద మఠంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొని శ్రీ శ్రీ శ్రీ మధుసూదనానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఉదయం బ్రహ్మముహూర్తం నుంచే ఆశ్రమంలో వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, గురుపాద పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారికి పుష్పమాలలు, ఫలాలు సమర్పించి గురుభక్తిని చాటుకున్నారు. ఆశ్రమ ప్రాంగణమంతా భజనలు, నామసంకీర్తనలు, స్తోత్ర పారాయణాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి స్వామి వారు ఆధ్యాత్మిక సందేశం అందించారు. గురువు అంటే అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞాన జ్యోతిని వెలిగించే దైవస్వరూపమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ గురువును గౌరవించి, వారు చూపిన ధర్మమార్గంలో నడవాలని సూచించారు. సేవ, సత్యం, ధర్మం అనే మూడు విలువలను జీవితంలో ఆచరిస్తేనే మానవ జన్మ సార్థకమవుతుందని వివరించారు. గురువు ఆశీస్సులతోనే వ్యక్తిత్వ వికాసం, ఆధ్యాత్మిక ప్రగతి, సమాజ శ్రేయస్సు సాధ్యమవుతాయని స్వామి వారు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు కలగాలని ఆశీర్వదించారు. గురుపౌర్ణమి సందర్భంగా గురువును దర్శించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని పలువురు భక్తులు తెలిపారు. కార్యక్రమం అనంతరం ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులందరూ భక్తి శ్రద్ధలతో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, స్థానిక ప్రముఖులు, అలాగే తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన అనేక గ్రామాల నుంచి



వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గురుభక్తిని చాటుకున్నారు. గురుపౌర్ణమి వేడుకలు భక్తి, ఆధ్యాత్మికత, గురుభక్తికి ప్రతీకగా ఘనంగా సాగగా, స్వామి వారి ఆశీస్సులతో తమ జీవితాలు సుఖశాంతులతో నిండాలని భక్తులు ప్రార్థించారు.

# శిశుమందిర్‌లో ఘనంగా గురుపూజోత్సవం.

**– గురువులే జ్ఞానానికి మార్గదర్శులు బొడ్డు శంకర్**




ప్రజాదివాస్
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతీ విద్యా మందిర్ హై స్కూల్‌లో బుధవారం గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేదవ్యాస మహర్షి జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంచాలన సమితి అధ్యక్షులు బొడ్డు శంకర్ మాట్లాడుతూ, గురుపౌర్ణమి భారతీయ సంస్కృతిలో అత్యంత పవిత్రమైన పర్వదినమని అన్నారు. వేదవ్యాస మహర్షి జన్మదినాన్ని పురస్కరించుకుని గురుపూజోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీ అని పేర్కొన్నారు. మన జీవితంలో తల్లిదండ్రుల తర్వాత అత్యున్నత స్థానం గురువుకే దక్కుతుందని, గురువు కేవలం విద్యనే కాకుండా విలువలు, సంస్కారం, జ్ఞానాన్ని అందించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారని చెప్పారు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానదీపం వెలిగించే వ్యక్తి గురువేనని, అందుకే గురువును బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులతో సమానంగా భావించి పూజించడం భారతీయ సంప్రదాయమని వివరించారు. ఒక మంచి గురువు గొప్ప గ్రంథాలయంతో సమానమని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు తమ ఆచార్యులకు పాదపూజ చేసి సన్మానించారు. గురువుల ఆశీర్వాదాలు తీసుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం భక్తి, గౌరవ భావాలతో సాగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సంచాలన సమితి ఉపాధ్యక్షులు బాలరాజు గౌడ్, విద్వత్ సమితి సభ్యులు ఎస్.ఎన్. చారి, పాఠశాల ప్రధానాచార్యులు నాగభూషణం, అకాడమిక్ ప్రిన్సిపాల్ నాగేష్, ఆచార్య బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సినారె సాహిత్యం తెలుగు జాతికి చిరస్మరణీయం..

**–తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో సినారె జయంతి వేడుకలు ఘనంగా**



ప్రజాదివాస్
తెలంగాణ సాహిత్యానికి విశిష్ట సేవలందించిన జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి. నారాయణరెడ్డి (సినారె) సాహిత్యం భావితరాలకు ఆదర్శప్రాయమని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి, సాహితీవేత్త కందుకూరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం తెలంగాణ రచయితల వేదిక (తెరవే) ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం భవనంలో సినారె జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సినారె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
అనంతరం జరిగిన సభలో కందుకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, సాహిత్యంలో దాదాపు అన్ని ప్రక్రియల్లో రచనలు చేసి సినారె ఆదర్శ సాహితీవేత్తగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన సాహిత్యంపై ఎన్నో పరిశోధనలు జరిగాయని, తెలుగు భాషకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. విశిష్ట అతిథి, ప్రముఖ వ్యాఖ్యాత, ఉపాధ్యాయ సంఘ నాయకులు అంభీర్ మనోహర్ మాట్లాడుతూ గజల్, గేయం, పాట, కవిత్వం తదితర అన్ని సాహిత్య ప్రక్రియల్లో విశేష కృషి చేసిన మహనీయుడు సినారె అని కొనియాడారు. మన ప్రాంతానికి చెందిన మహాకవి జ్ఞానపీఠ పురస్కారం అందుకోవడం తెలంగాణ ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించగా, పలువురు కవులు సినారెకు అంకితంగా తమ కవితలను వినిపించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాఖ్యాత అంభీర్ మనోహర్, బి. నాగభూషణం, తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షుడు గఫూర్, ప్రధాన కార్యదర్శి శిక్షక్ మోహన్‌రాజ్, కాసర్ల రామచంద్రం, కాశ నర్సయ్య, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



# వాటికి దూరం ఉండటం మొదలుపెట్టా!

"నా దారికొచ్చిన ప్రతి సినిమా చేసుకుంటూ వెళ్లిపోవాలని నేనెప్పుడూ అనుకోను. ఎందుకంటే ఒకేసారి అన్ని చిత్రాలు చేస్తే మన వందశాతం బెస్ట్‌ని ఇవ్వలేము" అంటోంది నటి రితికా నాయక్. 'మిరాయ్' విజయం తర్వాత ఇప్పుడామె నుంచి వస్తున్న కొత్త సినిమా 'కొరియన్ కనకరాజు'. వరుణ్ తేజ్ టైటిల్ పాత్ర పోషించారు. మేర్లపాక గాంధీ తెరకెక్కించారు. ఇది ఆగస్టు 7న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించింది రితికా. **ఎవరూ చేయని కొత్త ప్రయత్నమిది..**"కామెడీ హారర్ జానర్ పాతదే అయినా.. ఈ కథ, కాన్సెప్ట్ మాత్రం చాలా కొత్తగా ఉంటుంది. ఇంతవరకు ఎవరూ చేయని విభిన్నమైన ప్రయత్నమిది. రాయలసీమ నేపథ్యంలో సాగే కథతో ఇది రూపొందింది. వరుణ్ ఇందులో కనకరాజు పాత్రలో కనిపిస్తారు. తను కనకరాజు నుంచి కొరియన్ కనకరాజుగా మారే తీరు.. ఈ కథలో కొరియన్ థీమ్ భాగమయ్యే విధానం చాలా ఆసక్తికరంగా ఉంటాయి. ఇందులోని వినోదం ప్రేక్షకుల్ని బాగా అలరిస్తుంది. వరుణ్ – సత్యల కామెడీ ట్రాక్ కడుపుబ్బా నవ్విస్తుంది. అలాగే దీంట్లో వీటీవీ గణేశ్, బుల్లిరాజు రేవంత్ లాంటి కమెడియన్స్ ఉన్నారు. వీళ్ల కాంబోలో వచ్చే కామెడీ కూడా అందర్నీ ఆకట్టుకుంటుంది".



# సోషల్‌మీడియాలో ట్రోల్స్.. అల్లు అర్జున్ కీలక వ్యాఖ్యలు..

నచ్చని వాళ్ల గురించి ఆలోచించడం కంటే, నచ్చే పనిచేసుకుంటూ వెళ్లిపోవడం మంచిదని అభిమానులకు సూచించారు అల్లు అర్జున్ . సామాజిక మాధ్యమాల వేదికగా ఒక హీరోపై మరో హీరో అభిమానులు విమర్శలు చేయడం, వారి లోపాలను ఎత్తి చూపడం ఇటీవల కాలంలో విపరీత ధోరణికి దారి తీస్తోంది. మరీ ముఖ్యంగా మార్ఫింగ్ ఫొటోలు, మీమ్స్‌తో ట్రోల్ చేయడం ఎక్కువైంది. ఈ నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో అల్లు అర్జున్ తన అభిమానులను కలిశారు. వారితో కలిసి ఫొటోలు దిగారు. ఈ సందర్భంగా బన్ని కీలక వ్యాఖ్యలు చేశారు."ఈ రోజు నేను ఇక్కడ ఉండటం చాలా గర్వంగా ఉంది. ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు. మీలో ఆ ఉత్సాహాన్ని ఎప్పటికీ పోనీయకండి. నా అభిమానులకే కాదు, నన్ను ద్వేషించే వారికీ ఈ విషయం చెప్పాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. ఒకరిపై విమర్శలు చేయడం ఎప్పుడూ సరైనది కాదు. మనకు నచ్చని వాళ్ల కోసం మన డబ్బును ఖర్చు పెడతామా? లేదు కదా! అలాగే, మనకు నచ్చని వాళ్ల కోసం మన సమయం, డబ్బు, శక్తి ఎందుకు ఖర్చు చేయాలి? సోషల్‌మీడియాలో వచ్చే ట్రోల్‌పై స్పందించడం కంటే... ఆ సమయాన్ని మీ సొంత ఎదుగుదల కోసం ఉపయోగించుకోండి. మీకు నచ్చిన పని చేయండి. నీకు నచ్చిన అమ్మాయి ఇంటి ముందు కూర్చోండి. పర్లేదు కనీసం నువ్వు ఆ సమయాన్ని అయినా ఆస్వాదిస్తావు కదా. ఎవరినీ ఎప్పుడూ ట్రోల్స్ చేయకండి" అని అల్లు అర్జున్ సూచించారు. అభిమానుల సమావేశంలో బన్ని చేసిన ఈ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

# 'పొలిమేర 3' ప్రారంభం



తెలుగులో విజయవంతమైన ఫ్రాంచైజీల్లో 'పొలిమేర' ఒకటి. ఇప్పటికే రెండు సినిమాలు రాగా, మరో చిత్రం 'పొలిమేర – 3' సోమవారం మొదలైంది. ఈసారి సినిమాలో యాక్షన్ కింగ్ అర్జున్ ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. 'బ్లాస్ట్ జోన్' సినిమాతో ఇటీవలే ఘన విజయాన్ని అందుకున్న ఆయన ఇందులో ఓ శక్తిమంతమైన పాత్రలో నటించనున్నారు. సత్యం రాజేశ్, కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, బాలాదిత్య, రాకేందు మౌళి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. తొలి రెండు చిత్రాల్ని తెరకెక్కించిన డా.అనిల్ విశ్వనాథ్ దర్శకత్వంలోనే 'పొలిమేర 3' రూపొందుతోంది. వంశీ నందిపాటి, జాన్వీ నారంగ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్‌నివ్వగా, డి.సురేశ్‌బాబు కెమెరా స్విచ్చాన్ చేశారు.

# ఇలాంటి లవ్‌స్టోరీల కోసం ఎదురుచూశా: నాగ చైతన్య



తనకు ప్రేమకథలంటే ఇష్టమన్నారు నటుడు నాగ చైతన్య . కొవిడ్ తర్వాత లవ్‌స్టోరీలు తెరకెక్కట్లేదని తాను బాధపడినట్లు చెప్పారు. కిరణ్ అబ్బవరం హీరోగా వచ్చిన తాజా చిత్రం 'చెన్నైలవ్ స్టోరీ'. ఈ సినిమా ప్రేక్షకాదరణ సొంతం చేసుకోవడంతో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు నాగచైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు."కొవిడ్ తర్వాత ప్రేమకథలు రావట్లేదని భయపడ్డా. ప్రేక్షకులు థియేటర్‌లకు వెళ్తారా.. ప్రేమకథలు చూస్తారా? అని అనుకున్నాను. ఇప్పుడు మళ్లీ ఆ ట్రెండ్ ప్రారంభమైంది. 'చెన్నై లవ్‌స్టోరీ'తో మంచి ప్రేమకథను అందించారు. ఇప్పటి వరకూ ఇద్దరు ప్రేమించుకోవడం పెళ్లి చేసుకోవడం ఇలాంటి కథలే చూశాం. కానీ, బ్రేకప్ ప్రేమకథ ఎలా ఉంటుందనేది ఇందులో చూపించారు. ఇప్పటి తరానికి బాగా కనెక్ట్ అయ్యే కథ ఇది. ఇలాంటి స్టోరీలు రావాలని ఎంతో ఎదురుచూశా. ఈ చిత్రం చూసిన తర్వాత చాలా ఆనందించా" అని నాగచైతన్య అన్నారు. సాయి రాజేశ్ ఈ కథను చాలా గొప్పగా రాశారని ప్రశంసించారు.కిరణ్ అబ్బవరం ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చారని నాగచైతన్య అన్నారు. 'క' సినిమా ఈవెంట్‌లో కిరణ్ స్పీచ్ విని తాను ఎంతో బాధపడినట్లు చెప్పారు. సినిమా కోసం కిరణ్ ఎంతో కష్టపడతాడని తెలిపారు. శ్రీ గౌరీ ప్రియ కెరీర్‌లో ఈ సినిమా ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. ఈ చిత్రబృందమంతా ఎంతో కష్టపడి వర్క్ చేసిందని.. కొత్త వాళ్లను ప్రోత్సహించడంలో నిర్మాత ఎస్‌కేఎన్, దర్శకుడు సాయి రాజేశ్ ఎప్పుడు ముందుంటారని తెలిపారు. ఒక సినిమా పోస్టర్ మీద కలెక్షన్‌లు వేయడం కంటే ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకోవడం నిజమైన విజయమని నాగచైతన్య అన్నారు.

# విజయ్ అభిమానులకు మరో గుడ్‌న్యూస్..



తమిళనాడు సీఎం, కథానాయకుడు విజయ్ అభిమానులకు మరో శుభవార్త. ఆయన కీలక పాత్రలో హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'జన నాయగన్'. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ అభిమానులను అలరిస్తోంది. ఇక ఇప్పుడు మరింత జోష్ పెంచేందుకు చిత్ర బృందం సిద్ధమైంది. వివిధ కారణాల వల్ల తొలగించిన సన్నివేశాలను అందుబాటులోకి తీసుకురానుంది. ఈ విషయాన్ని చిత్ర దర్శకుడు హెచ్.వినోద్ తాజాగా వెల్లడించారు.ఓ కార్యక్రమంలో పాల్గొన్న హెచ్.వినోద్‌ను అక్కడి వ్యాఖ్యాత 'ఫైనల్ వెర్షన్ నుంచి ఏవైనా సన్నివేశాలను తొలగించారా?' అని అడగ్గా, 'అవును' అని సమాధానం ఇచ్చారు. "మొత్తం ఆరు సన్నివేశాలను తొలగించాం. అందులో రెండు కామెడీ, రెండు యాక్షన్, రెండు ఎమోషనల్ సీన్స్ ఉన్నాయి. ఒకదాని తర్వాత ఒకటి విడుదల చేసేందుకు చిత్ర నిర్మాణ సంస్థ సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. వాటిని పూర్తి చేసి ప్రొడక్షన్ కంపెనీకి అందిస్తాం. వచ్చే వారం నుంచి ఆ సన్నివేశాలు అందుబాటులోకి రావచ్చు" అని హెచ్ వినోద్ తెలిపారు.అయితే, ఈ డిలీట్ చేసిన సన్నివేశాలను థియేటర్‌లో సినిమాకు జత చేస్తారా? లేక యూట్యూబ్‌లో విడుదల చేస్తారా? అన్నదానిపై స్పష్టత లేదు. ఈ విషయమై చిత్ర బృందం ప్రస్తుతం సందిగ్ధంలో ఉన్నట్లు కోలీవుడ్ టాక్. ఎందుకంటే ఇప్పటికే థియేట్రికల్ వెర్షన్ రన్‌టైమ్ 3 గంటలు దాటేసింది. కొత్తవి జత చేస్తే నిడివి మరింత పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల సినిమాపై ప్రభావం చూపే అవకాశమూ లేకపోలేదు. మరి చిత్ర బృందం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. దీనిపై స్పష్టత రావాలంటే మరో వారం వేచి చూడాల్సిందే. మరోవైపు 'జన నాయగన్' బాక్సాఫీస్ వద్ద రూ.200 కోట్లకు పైగా వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి.

# ఎన్టీఆర్ భుజానికి గాయం



హైదరాబాద్: ప్రముఖ నటుడు ఎన్టీఆర్ గాయపడ్డారు. సోమవారం సాయంత్రం భుజానికి స్వల్ప గాయమైనట్లు ఆయన కార్యాలయం తెలిపింది. డా.జె.మధుసూదన్‌రావు, డా.ఆర్.ఎ. పూర్ణచంద్ర తేజస్వి నేతృత్వంలోని బృందం పూర్తిస్థాయి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించింది. ఎన్టీఆర్ పూర్తిగా కోలుకునేందుకు 6–8 వారాల విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినట్లు తెలిపింది. అభిమానులు, శ్రేయోభిలాషులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఎన్టీఆర్ ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తామని పేర్కొంది.

# ఆ పేరును ప్రజాసేవకు ఉపయోగిస్తా.. విశాల్ పొలిటికల్ ఎంట్రీ!

ధనుష్ ఇటీవల అభిమానులను ఉద్దేశించి మాట్లాడిన కామెంట్స్ ఆయన రాజకీయాల్లోకి వస్తారనే చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరో హీరో కూడా ఈ లిస్ట్‌లో చేరారు. విశాల్ తాజాగా చేసిన వ్యాఖ్యలతో ఆయన రాజకీయాల్లోకి రానున్నారనే చర్చ జోరందుకుంది. ఇప్పటి వరకూ తాను సొంతం చేసుకున్న మంచి పేరును ప్రజా సేవకు ఉపయోగించాలని అనుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఓ బహిరంగ సభలో విశాల్ మాట్లాడుతూ.. "ఇన్ని సంవత్సరాలుగా ఇండస్ట్రీలో నటుడిగా మంచి పేరు తెచ్చుకున్నాను. మీరు చూపిన అభిమానానికి.. మీకు తిరిగి ఏదో ఒకటి చేయాలని భావిస్తున్నాను. ఇకపై నా ప్రయాణం సాధారణంగా ఉండదు. ఎలాంటి అడ్డదారులు లేకుండా నేరుగా, నిజాయతీగా ప్రజలకు సేవ చేయాలని అనుకుంటున్నా. ఆ మార్గంలో ప్రయాణిస్తూ అన్ని రంగాల్లో మీకు అండగా ఉంటాను" అని అన్నారు . భవిష్యత్తులో ఆయన రాజకీయాల్లోకి వచ్చే ఆలోచనలో ఉన్నట్లు ఈ మాటలు స్పష్టం చేస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.ఇక 2024లో విశాల్ రాజకీయాల్లోకి రానున్నట్లు వార్తలు వచ్చినప్పుడు ఆయన స్వయంగా ఈ అంశంపై స్పందించారు. "నన్ను నటుడిగా, సామాజిక కార్యకర్తగా తమిళనాడు ప్రజలు ఎంతో గౌరవిస్తారు. వాళ్లకు ఎప్పుడూ రుణపడి ఉంటాను. నా అభిమాన సంఘాన్ని కేవలం సాధారణ పనులకే కాకుండా.. ప్రజా సేవకోసం కూడా నడిపిస్తాను. దీని వెనుక ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. అయితే, భవిష్యత్తులో పరిస్థితులు అనుకూలిస్తే ప్రజల తరఫున నిలబడేందుకు నేను వెనకాడను" అని ఆయన స్పష్టం చేశారు.

